RBL BANK
apno ka bank

# అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు

# ముఖ్యమైన వాస్తవ ప్రకటన

| అంశము/ముఖ్య వాస్తవాలు | రిమార్కులు/వివరణ |
|---|---|
| జాయినింగ్ ఫీజు | ప్రాథమిక మరియు యాడ్ఆన్ కార్డుదారుకు ఏమీ లేదు |
| సభ్యత్వ రుసుము (వార్షికం/నెలవారీ) | రు. 50-5000 (ఎంఐటిసి లో కార్డ్ వేరియంట్ ప్రకారము); యాడ్ఆన్ కార్డుకు ఏమీ లేదు |
| నగదు అడ్వాన్సు రుసుము | నగదు మొత్తముపై 2.5% (కనీసం రు. 500) |
| సేవా రుసుములు | ప్రభుత్వముచే నిర్ధారించబడినట్లుగా జిఎస్టి (వర్తింపు ప్రకారం 18%) |
| రివాల్వింగ్ క్రెడిట్ మరియు నగదు అడ్వాన్సులు రెండింటికీ ఫైనాన్స్ ఛార్జీలు | నెలకు 3.99% వరకూ ఎపిఆర్ (సంవత్సరానికి 47.88%) |
| ఆలస్యపు చెల్లింపు రుసుము | కస్టమరు యొక్క మొత్తం బకాయి నిల్వ బాకీ సొమ్ముపై ఆధారపడి వసూలు చేయబడే ఆలస్యపు చెల్లింపు రుసుము రు. 5 - 1300 ఉంటుంది |
| క్రెడిట్ పరిమితి | స్వాగత లేఖ మరియు నెలవారీ స్టేట్‌మెంట్లలో వెల్లడించబడుతుంది |
| లభ్యతలో ఉన్న క్రెడిట్ పరిమితి | నెలవారీ స్టేట్‌మెంట్లలో వెల్లడించబడుతుంది |
| నగదు విత్‌డ్రాయల్ పరిమితి | నెలవారీ స్టేట్‌మెంట్లలో వెల్లడించబడుతుంది |
| బిల్లింగ్ స్టేట్‌మెంట్లు – కాలానుగతము మరియు పంపించు రూపము | భౌతిక/ఇ-స్టేట్‌మెంట్లు నెలవారీగా పంపించబడతాయి (ఎంచుకున్న ప్రాధాన్యత ప్రకారం రూపము) |

| | |
|---|---|
| **చెల్లించాల్సియున్న కనీస మొత్తము (బకాయీ ఉన్న కనీస మొత్తము)** | మొత్తం, జిఎస్‌టి + ప్రస్తుత నెల ఈఎంఐ బాకీలు + 100% రుసుము/ ఛార్జీలు + [గరిష్టంగా (5% (చిల్లర ఖర్చులు, నగదు అడ్వాన్సు, వడ్డీ) లేదా రు. 200)] + మునుపటి చెల్లించబడని ఎంఏడి (ఏదైనా ఉంటే)* |
| **చెల్లింపు యొక్క పద్ధతి** | స్థాయీ సూచన (న్యాచ్) ద్వారా కాలానుగత చెల్లింపు లేదా నెఫ్ట్/చెక్కు/మైకార్డ్ యాప్/ఆన్‌లైన్ గుండా ఒకేసారి చెల్లింపు |
| **బిల్లింగ్ వివాదాల పరిష్కారము** | స్టేట్‌మెంట్ జారీ చేయబడిన 30 రోజుల లోపున కార్డ్ మెంబర్ (https://rblbank.com/download-forms/credit-cards) వెబ్‌సైట్ పై అందుబాటులో ఉన్న వివాదాల ఫారమును సంతకం చేసి ఆర్‌బిఎల్ బ్యాంకుకు ఇమెయిల్ చేయవచ్చు లేదా పంపించవచ్చు |
| **కార్డును జారీచేసినవారి సంపూర్ణ తపాలా చిరునామా** | కార్డ్ సర్వీసెస్, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్., యూనిట్ నం 306-311, 3 వ ఫ్లోర్, JMD మెగాపోలిస్, సోహ్నా రోడ్, సెక్టార్ - 48, గుర్‌గాంవ్, హర్యానా- 122018 |
| **కస్టమర్ కేర్ సర్వీస్ యొక్క సంప్రదింపు వివరాలు** | టోల్ ఫ్రీ నంబర్: 1800 121 9050 లేదా 022-6232 7777 మాకు ఇమెయిల్ చేయండి: cardser-vices@rblbank.com<br><br>బజాజ్ ఫిన్‌సర్వ్ ఆర్‌బిఎల్ బ్యాంక్ సూపర్ కార్డుల టోల్ ఫ్రీ నంబర్ కోసం: 022-7119 0900 supercard-service@rblbank.com పై మాకు ఇ-మెయిల్ చేయండి |

| | |
|---|---|
| **విజ్ఞప్తి పరిష్కార అధికారి యొక్క సంప్రదింపు వివరాలు** | శ్రీ వికాస్ నిగమ్ - 022-71432700 పై కాల్ చేయండి లేదా principalnodalofficer@rblbank.com కి ఇమెయిల్ చేయండి |

*ప్లాటినం అడ్వాంటేజ్ సూపర్ కార్డ్ తప్ప అన్ని కార్డులకూ, దానికైతే 's 20%

ఇందులోని "అత్యంత ముఖ్యమైన షరతులు మరియు నిబంధనలు" **("ఎంఐటిసి")** మరియు సమాచారము అంతయునూ ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ **("ఆర్‌బిఎల్ బ్యాంక్")** చే జారీ చేయబడిన క్రెడిట్ కార్డులు అన్నింటికీ వర్తిస్తుంది మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ మెంబర్ ఒప్పందము మరియు ఉత్పాదన షరతులు మరియు నిబంధనలు (వర్తించిన చోటల్లా) తో కలిపి చదువుకొని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంక్ యొక్క విచక్షణ మేరకు మరియు ఎప్పటికప్పుడు సమయానుగుణంగా వర్తించే చట్టాలకు అనుగుణంగా ఎంఐటిసి మార్పుకు లోబడి ఉంటాయి.

## (A) రుసుములు మరియు ఛార్జీలు

### (i) కార్డ్ మెంబర్ చే చెల్లించబడవలసియున్న వార్షిక సభ్యత్వ రుసుము

| **క్రెడిట్ కార్డు వేరియంట్** | **వార్షిక రుసుము (1వ సంవత్సరం)** | **వార్షిక రుసుము (2వ సంవత్సరం ఇక ముందుకు)** |
|---|---|---|
| ఇన్‌సిగ్నియా | లేదు | లేదు |
| ఐకాన్ | రు. 5000 | రు. 5000 |
| వరల్డ్ సఫారీ | రు. 3,000 | రు. 3,000 |
| మనీట్యాప్ బ్లాక్ | రు. 3,000 | రు. 3,000 |
| బ్లాక్ బస్టర్ | రు. 3,000 | రు. 3,000 |
| ప్లాటినం మాక్సిమా ప్లస్ | రు. 2,500 | రు. 2,500 |
| ప్లాటినం మాక్సిమా | రు. 2,000 | రు. 2,000 |
| ప్లాటినం డిలైట్ | రు. 1,000 | రు. 1000 (రు. 2 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| పాప్‌కారన్ | రు. 1,000 | రు. 1,000 |
| సినిమాలు మరియు మరెన్నో | రు. 1,000 | రు. 1,000 (రు. 1.5 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |

| క్రెడిట్ కార్డు వేరియంట్ | **వార్షిక రుసుము (1వ సంవత్సరం)** | **వార్షిక రుసుము (2వ సంవత్సరం ఇక ముందుకు)** |
|---|---|---|
| టైటానియం డిలైట్ | రు. 750 | రు. 750 (రు. 1.5 లక్ష లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| ఎంఓక్యాష్ | రు. 500 | రు. 500 (రు. 1 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| షాప్‌రైట్ | రు. 500 | రు. 500 (రు. 1.5 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| ప్లే | రు. 500 | రు. 500 (రు. 1.5 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| వికార్డ్ | లేదు | రు. 500 (రు. 1 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| పైసాబజార్ డ్యుయెట్ ప్లస్ కార్డు | రు. 1499 | రు. 1499 (రు. 4 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| పైసాబజార్ డ్యుయెట్ (ఇంతకు మునుపు "పైసా ఆన్ డిమాండ్" అనబడేది) 2022, సెప్టెంబర్ 1 కి ముందు జారీ చేయబడినది | రు. 500 | రు. 500 |
| పైసాబజార్ డ్యుయెట్ (ఇంతకు మునుపు "పైసా ఆన్ డిమాండ్" అనబడేది) 2022, సెప్టెంబర్ 1 తర్వాత జారీ చేయబడినది | లేదు | లేదు |
| ఫన్+ | రు. 499 | రు. 499 (రు. 1.5 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| మనీట్యాప్ | రు. 499 | రు. 499 (రు. 2 లక్ష లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |

| | | |
|---|---|---|
| లేజీపే | లేదు | లేదు |
| బ్యాంక్‌బజార్ సేవ్ మ్యాక్స్ ప్రో | 1499 | 1499 |
| బ్యాంక్‌బజార్ సేవ్ మ్యాక్స్ | లేదు | లేదు |
| యూనీఖ్ (కస్టమైజబుల్) | కస్టమ్ రుసుము | కస్టమ్ రుసుము |
| కుకీలు (2021, మే 10 కి ముందు జారీ చేయబడిన కార్డుల కొరకు) | రు 500 | రు 500 |
| పార్క్+ | రు. 999 | రు. 999 |
| రింగ్ | లేదు | రు. 499 (రు. 1.5 లక్షలు లేదా ఆపైన చేసిన వార్షిక ఖర్చులపై మాఫీ) |
| ఐగ్లోబ్ | రు. 3000 | రు. 3000 |
| ప్లాటినం ఛాయిస్ సూపర్‌కార్డ్ | రు. 499 | రు. 499 |
| ప్లాటినం క్లాసిక్ సూపర్ కార్డ్ | రు. 499 | రు. 499 |
| ప్లాటినం అడ్వాంటేజ్ సూపర్‌కార్డ్ | రు. 499 | రు. 499 |
| ప్లాటినం షాప్‌మార్ట్ సూపర్‌కార్డ్ | రు. 499 | రు. 499 |
| ప్లాటినం షాప్‌డెయిలీ సూపర్‌కార్డ్ | రు. 499 | రు. 499 |
| ప్లాటినం ప్లస్ సూపర్ కార్డ్ | రు. 999 | రు. 999 |
| ప్లాటినం బోనస్ సూపర్‌కార్డ్ | రు. 999 | రు. 999 |
| ప్లాటినం షాప్‌గెయిన్ సూపర్‌కార్డ్ | రు. 1499 | రు. 1499 |
| ప్లాటినం ట్రావెల్‌ఈజీ సూపర్‌కార్డ్ | రు. 999 | రు. 999 |

| | | |
|---|---|---|
| ప్లాటినం ప్రైమ్ సూపర్‌కార్డ్ | రు. 999 | రు. 999 |
| ప్లాటినం మ్యాక్స్ సూపర్‌కార్డ్ | రు. 999 | రు. 999 |
| ప్లాటినం ఎడ్జ్ సూపర్‌కార్డ్ | రు. 1999 | రు. 1999 |
| బింగే సూపర్ కార్డ్ | రు. 999 | రు. 999 |
| ప్లాటినం లైఫ్‌ఈజీ సూపర్‌కార్డ్ | రు. 1999 | రు. 1999 |
| వరల్డ్ ప్రైమ్ సూపర్‌కార్డ్ | రు. 2999 | రు. 2999 |
| వరల్డ్ మ్యాక్స్ సూపర్ కార్డ్ | రు. 2999 | రు. 2999 |
| వరల్డ్ ప్లస్ సూపర్‌కార్డ్ | రు. 4999 | రు. 4999 |
| ఈజీసేవర్ సూపర్‌కార్డ్ | రు. 499 | రు. 499 |
| మైఫస్ట్ సూపర్‌కార్డ్ | రు. 999 | రు. 999 |
| | **నెలవారీ రుసుము (1వ నెల)** | **నెలవారీ రుసుము (2వ నెల నుండి ఆపై)** |
| కుకీలు (2021, మే 10 తర్వాత జారీ చేయబడిన కార్డుల కొరకు) | రు. 100 | రు. 100 (మునుపటి నెలలో రు. 5,000 లేదా ఆపైన చేసిన నెలవారీ ఖర్చులపై మాఫీ చేయబడినది) |
| మంత్లీ ట్రీట్స్ (2021 నవంబర్ 1 కి ముందు జారీ చేయబడిన కార్డుల కొరకు) | రు. 50 | రు. 50 (మునుపటి నెలలో రు. 3,000 లేదా ఆపైన చేసిన నెలవారీ ఖర్చులపై మాఫీ చేయబడినది) |
| మంత్లీ ట్రీట్స్ (2021 నవంబర్ 1 తర్వాత జారీ చేయబడిన కార్డులకు) | రు. 75 | రు. 75 (మునుపటి నెలలో రు. 3,000 లేదా ఆపైన చేసిన నెలవారీ ఖర్చులపై మాఫీ చేయబడినది) |

| | | |
|---|---|---|
| మంత్లీ ట్రీట్స్ (డిసెంబర్ 07, 2023 నుండి అమలులోనికి)** | రు. 100 | రు. 100 (మునుపటి నెలలో రు. 5,000 లేదా ఆపైన చేసిన నెలవారీ ఖర్చులపై మాఫీ చేయబడినది) |

***వార్షిక రుసుము (1** వ సంవత్సరం**) మొదటి** క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్ లో ఛార్జ్ చేయబడుతుంది.

**సవరించబడిన రుసుము ప్రస్తుత కార్డుదారులు అందరికీ వర్తిస్తుంది.

**(ii)** ఆర్‌బిఎల్ బ్యాంక్ చే జారీ చేయబడిన వివిధ క్రెడిట్ కార్డు (ల) పై వర్తించే వార్షిక రుసుము ఒక కార్డ్ మెంబర్ నుండి మరో కార్డ్ మెంబర్ కు మరియు క్రెడిట్ కార్డ్ నుండి మరో క్రెడిట్ కార్డు యొక్క నిర్దిష్ట వివరణ నుండి వ్యత్యాసంగా ఉండవచ్చు. క్రెడిట్ కార్డ్ కొరకు దరఖాస్తు చేసే సమయములో మరియు/లేదా సదరు క్రెడిట్ కార్డ్ జారీ చేసే సమయములో కార్డ్ మెంబర్ కు తెలియజేయబడిన విధంగా వర్తించు రుసుములు ఉంటాయి. తదుపరి, అట్టి రుసుములు, వర్తించు ప్రకారము, కార్డ్ మెంబర్ యొక్క ఖాతాకు నేరుగా ఛార్జ్ చేయబడతాయి మరియు తదనుగుణంగా కార్డ్ స్టేట్‌మెంట్ పైన కనబరచబడతాయి. సభ్యత్వ రుసుము (ఏదైనా ఉంటే) యొక్క వెనుకకు అనుసంధానించబడిన ఖర్చు యొక్క వివరమైన షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి ఉత్పాదన షరతులు మరియు నిబంధనలు (వర్తించిన చోట) చూడండి.

## ఇతర రుసుములు మరియు ఛార్జీలు

| | |
|---|---|
| యాడ్-ఆన్ కార్డు రుసుము | లేదు |
| కార్డు మార్పిడి (పోగొట్టుకోవడం/ దొంగిలించబడటం / తిరిగి జారీ/ ఏదేని ఇతర మార్పిడి) | లేదు, ఇతరత్రా కనబరచి ఉంటే తప్ప |
| డూప్లికేట్ స్టేట్‌మెంట్ రుసుము | లేదు |
| విదేశీ కరెన్సీ లావాదేవీ/ డైనమిక్ మరియు స్థిర మార్పిడి లావాదేవీలు - మార్కప్ ఛార్జీలు* | 3.5% వరకూ |
| | ఇన్‌సిగ్నియా క్రెడిట్ కార్డులపై 1.5% |
| | వరల్డ్ సఫారీ క్రెడిట్ కార్డుపై 0% |

| | |
|---|---|
| ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచీలలో నగదు చెల్లింపు | రు. 100/- ఆర్‌బిఎల్ బ్యాంక్ శాఖలో చేయబడిన లావాదేవీలపై నగదు డిపాజిట్ ఛార్జీలు |
| రైల్వే టికెట్ల కొనుగోలు / రద్దుపై సర్-ఛార్జీ | ఐఆర్‌సిటిసి సర్వీస్ ఛార్జీలు + పేమెంట్ గేట్‌వే లావాదేవీ ఛార్జీలు (టికెట్ మొత్తంపై 1.8% వరకూ + ఐఆర్‌సిటిసి సర్వీస్ ఛార్జీలు). వివరాలకై IRCTC వెబ్‌సైట్ చూడండి |
| ఫ్యూయల్ కొనుగోలుకు గాను ఇండియాలోని పెట్రోల్ పంపుల వద్ద చేయబడిన లావాదేవీల కొరకు ఫ్యూయల్ లావాదేవీ ఛార్జీ | ఫ్యూయల్ లావాదేవీ విలువపై 1% సర్-ఛార్జీ లేదా రు.10/- ఏది ఎక్కువైతే అది (మర్చంట్ బ్యాంక్ పై ఆధారపడినది) |
| పరిమితిదాటినందుకు రుసుము / అపరాధరుసుము** (బాకీ మొత్తము గనక క్రెడిట్ పరిమితిని దాటితే విధించబడుతుంది | పరిమితిదాటిన మొత్తం యొక్క 2.5%, కనీసం రు.500కు లోబడి ఉంటుంది (అక్టోబర్ 09, 2023 నుండి అమలు) |
| వస్తు మరియు సేవల పన్ను | ప్రభుత్వ నిబంధనల ప్రకారము 18% ప్రామాణిక రేటు వసూలు చేయబడుతుంది |
| రివార్డ్ రిడెంప్షన్ రుసుము | అన్ని క్రెడిట్ కార్డులపై సంపాదించుకున్న మీ అందుబాటులో ఉన్న రివార్డ్ పాయింట్లను రిడీమ్ చేయడంపై రివార్డ్ రిడెంప్షన్ రుసుము రూ. 99 + జిఎస్‌టి వర్తిస్తుంది. (ఇన్‌సిగ్నియా కార్డులు, ఇన్ సిగ్నియా ప్రైమ్ కార్డులకు రిడెంప్షన్ రుసుము వర్తించదు) |
| చెక్కు తిరిగిరాక/అంగీకరించని రుసుము ఆటో డెబిట్ రివర్సల్- నిధుల పైకీ బ్యాంక్ ఖాతా | రు. 500<br>(బజాజ్ ఫిన్‌సర్వ్ ఆర్‌బిఎల్ బ్యాంక్ సూపర్ కార్డుల కొరకు) |
| మర్చంట్ ఇఎంఐ ప్రాసెసింగ్ రుసుము*** | మర్చంట్ ఔట్‌లెట్/వెబ్‌సైట్/ యాప్ వద్ద లావాదేవీ చేయబడే సమయములో ఇఎంఐ మార్పిడులు అన్నింటి పైన రు. 199 + జిఎస్‌టి |

| | |
|---|---|
| అద్దె లావాదేవీలపై రుసుము# | ఎవరేని వర్తించే మర్చంట్ పైన చేసిన అద్దెల లావాదేవీలన్నింటిపై లావాదేవీ మొత్తముపై 1% రుసుము విధించబడుతుంది (2023 ఫిబ్రవరి 1 నుంచి అమలు) |

#మాస్టర్‌కార్డ్/వీసా చే కేటాయించబడినట్లుగా అద్దెల లావాదేవీల గుర్తింపు అనేది ఎంసిసిల (మర్చంట్ కేటగరీ కోడ్) పై ఆధారపడి ఉంటుందని ఇందుమూలంగా స్పష్టం చేయడమైనది. అద్దెకు కేటాయించబడిన ఎంసిసిల క్రింద తమకు తాము రిజిస్టర్ చేసుకున్న మర్చంట్ ఔట్‌లెట్/ఫ్రాంచైజీల వద్ద కొనుగోళ్ళకు అద్దె లావాదేవీపై రుసుము వర్తిస్తుంది.

*అక్టోబర్ 09, 2023 నుండి అమలు లోనికి వచ్చేలా, విదేశీ కరెన్సీలో నిర్వహించబడే అన్ని లావాదేవీలకు వర్తించునట్లుగా ఒక మార్కప్ రుసుమును చెల్లించవలసి ఉంటుంది. ఒక అంతర్జాతీయ ప్రదేశంలో (లేదా) భారతదేశంలో ఉండి, అయితే విదేశాలలో రిజిస్టర్ చేసుకున్న వ్యాపారుల వద్ద భారతీయ కరెన్సీలో నిర్వహించబడే అన్ని లావాదేవీలపై మార్కప్ రుసుము కూడా విధించబడుతుంది.

వ్యాపారి భారతదేశంలో ఉన్నప్పటికీ సైతమూ విదేశాలలో రిజిస్టర్ చేసుకున్న వ్యాపార వ్యవస్థాపనలలో చేసుకునే లావాదేవీలు సీమాంతర సరిహద్దు ఛార్జీని ఆకర్షిస్తాయి.

**పరిమితిని మించిన లావాదేవీల కారణంగా క్రెడిట్ పరిమితిని మించి నిల్వబకాయి ఉన్నట్లయితే పరిమితిని మించిన రుసుము వర్తిస్తుంది మరియు కస్టమర్ పరిమితిని మించిన సదుపాయాన్ని పొందేందుకు సమ్మతిని అందించారు. బ్యాంక్ రుసుములు, ఛార్జీలు మరియు వడ్డీని చెల్లించని కారణంగా క్రెడిట్ పరిమితిని మించి నిల్వబకాయి ఉన్నట్లయితే, ఆ మొత్తానికి పరిమితిని మించిన అపరాధరుసుము వర్తిస్తుంది.

***మర్చంట్ ఇఎంఐ ప్రాసెసింగ్ ఫీజుపై వివరమైన షరతుల కొరకు, దయచేసి ఆర్‌బిఎల్ బ్యాంక్ వెబ్‌సైట్ పైన మర్చంట్ ఇఎంఐ షరతులు మరియు నిబంధనలను చదువుకోండి.

ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డులన్నింటికీ రిటైల్ లావాదేవీల ఈఎంఐ మార్పిడిపై బేస్ రివార్డ్ పాయింట్లు కూడగట్టబడవు. ఇందులో రిటైల్ లావాదేవీలను ఈఎంఐ (స్ప్లిట్-ఎన్-పే)గా మార్చడం మరియు పిఓఎస్/వెబ్/మొబైల్ యాప్ పైనలో లావాదేవీలు చేసే సమయంలో ఉంచబడిన ఈఎంఐ మార్పిడి అభ్యర్థనలు ఇమిడి ఉంటాయి.

**విదేశీ కరెన్సీ లావాదేవీల కొరకు ముఖ్యమైన సమాచారము:** భారతీయ రూపాయలలో కాకుండా మరో కరెన్సీలో గనక ఒక లావాదేవీని చేసినట్లయితే, ఆ లావాదేవీ భారతీయ రూపాయల లోనికి మార్పిడి చేయబడుతుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ తో ఆ లావాదేవీ పరిష్కరించబడిన తేదీన ఆ మార్పిడి చోటు చేసుకుంటుంది, అది లావాదేవీని చేసిన అదే తేదీయే అయి ఉండకపోవచ్చు. ఒకవేళ ఒక లావాదేవీ గనక యుఎస్ డాలర్ కాకుండా మరో కరెన్సీలో చేపట్టిన పక్షములో ఆ మార్పిడి యుఎస్ డాలర్ల ద్వారా, మొదట ఛార్జ్ చేయబడిన మొత్తమును యుఎస్ డాలర్ల లోనికి మార్పిడి చేయడం, మరి ఆ తర్వాత పరిష్కరించబడే తేదీన మాస్టర్ కార్డ్/వీసాచే పేర్కొనబడిన మార్పిడి రేటు ప్రకారం యుఎస్ డాలర్ మొత్తాన్ని భారతీయ రూపాయల లోనికి మార్పిడి చేయడం ద్వారా మార్పిడి చేయబడుతుంది.

**దయచేసి గమనించండి:** విదేశీ కరెన్సీ లావాదేవీల మార్పిడులు అన్నియునూ తదుపరిగా అట్టి లావాదేవీలపై కరెన్సీ మార్పిడి అంశం విశ్లేషణ (ప్రస్తుతంగా 3.5%, ఇన్‌సిగ్నియా క్రెడిట్ కార్డుల కొరకు 1.5%, వరల్డ్ సఫారీ క్రెడిట్ కార్డ్ కొరకు 0%) విధించబడుతుందని దయచేసి గమనించండి. 2023, అక్టోబర్ 9 నుండి అమలులోనికి వచ్చేలా, ఒక అంతర్జాతీయ ప్రదేశంలో లేదా భారతదేశంలో ఉండి, అయితే విదేశాలలో రిజిస్టర్ చేసుకున్న వ్యాపారుల వద్ద భారతీయ కరెన్సీలో నిర్వహించబడే అన్ని లావాదేవీలపై మార్కప్ రుసుము విధించబడుతుంది. మార్కప్ రుసుము ప్రతి ప్రోడక్టు కొరకు ఫారెక్స్ ఛార్జీల మాదిరిగానే ఉంటుంది.

**(iii) నగదు అడ్వాన్సు రుసుము**

| | |
|---|---|
| నగదు విత్‌డ్రాయల్ ఛార్జీలు | విత్‌డ్రా చేసుకున్న నగదు మొత్తముపై 2.5% (కనీసం రు. 500) |

ఇండియాలో మరియు/లేదా విదేశాలలో ఏ ఎటిఎం ల నుండి అయినా సదరు ఎటిఎం (ల) లో గల అనుకూలతకు అనుగుణంగా ఎటిఎం లనుండి నగదును తీసుకోవడం కోసం కార్డ్ మెంబర్ తన క్రెడిట్ కార్డును ఉపయోగించుకోవచ్చు.

పైన కనబరచినట్లుగా నగదు విత్‌డ్రాయల్ ఛార్జీలు/ లావాదేవీ రుసుము అట్టి విత్‌డ్రాయల్స్ పైన విధించబడుతుంది మరియు తదుపరి/రాబోయే స్టేట్‌మెంట్ లో కార్డ్ మెంబర్ కు బిల్లు చేయబడుతుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణ మేరకు లావాదేవీ రుసుము మార్పుకు లోబడి ఉంటుంది. తదుపరిగా, నగదు విత్‌డ్రాయల్స్ యొక్క లావాదేవీలు అన్నింటికీ విత్‌డ్రాయల్ యొక్క తేదీ నుండి పూర్తి మరియు అంతిమ చెల్లింపు తేదీ వరకూ ఒక ఫైనాన్స్ ఛార్జీ (ఈ దిగువన ఇవ్వబడినట్లుగా) కూడా ఉంటుంది.

**(iv) వడ్డీ రహిత కాలవ్యవధి**

వడ్డీ రహిత క్రెడిట్ కాలవ్యవధి క్రెడిట్ కార్డ్ పైన వర్తించు స్కీముకు లోబడి 20 నుండి 50 రోజుల మధ్య శ్రేణిలో ఉండవచ్చు. అయినప్పటికీ, ఒకవేళ మునుపటి నెల యొక్క నిల్వమొత్తము పూర్తిగా చెల్లించక పోయినా లేదా ఒకవేళ కార్డ్ మెంబర్ గనక ఏటిఎం నుండి నగదును తీసుకున్నా అటువంటి క్రెడిట్ కాలవ్యవధి వర్తించదు.

**ప్రదర్శనాత్మకము**

ఒకవేళ కస్టమర్ 11/01/2019న రిటైల్ లావాదేవీని చేస్తే మరియు వారి ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ తేదీ 20/01/2019 మరియు చెల్లింపు గడువు తేదీ 09/02/2019 అయి ఉంటే. లావాదేవీ జరిగిన తేదీ నుండి చెల్లింపు గడువు తేదీ వరకు ఉండే 30 రోజుల వ్యవధిని వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధి అంటారు.

**(v) రివాల్వింగ్ క్రెడిట్ మరియు నగదు అడ్వాన్సులు రెండింటికీ ఫైనాన్స్ ఛార్జీలు**

కార్డ్ మెంబర్ గనక మునుపటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ ప్రకారము చెల్లింపు గడువు తేదీ నాటికి మొత్తం బకాయీ ఉన్న మొత్తమును గనక చెల్లించనప్పుడు, మొత్తం నిల్వ బకాయీ మొత్తము పూర్తిగా చెల్లించబడునంత వరకూ అట్టి లావాదేవీలు అన్నింటిపైనా ఫైనాన్స్ ఛార్జీలను నెలవారీ శాతము రేటుతో చెల్లించవలసి ఉంటుంది. ఈ ఫైనాన్స్ ఛార్జీలలో ఇవి చేరి ఉంటాయి (i) మొదటి విడతలో చేసిన

లావాదేవీలపై విధించబడే విభేదిత ఫైనాన్స్ ఛార్జీలు మరియు ఈ వడ్డీ లెక్కింపు యొక్క వ్యవధి లావాదేవీ తేదీ నుండి వడ్డీ రహిత కాల వ్యవధిలో మొదటి స్టేట్‌మెంట్ యొక్క బిల్లింగ్ తేదీ వరకు ఉంటుంది. (ii) ప్రారంభ నిల్వమొత్తం మరియు ప్రస్తుత స్టేట్‌మెంట్ విడత యొక్క కొత్త లావాదేవీలపై ఫైనాన్స్ ఛార్జీలు విధించబడతాయి. తర్వాతి స్టేట్‌మెంట్ నుండి, ఈ ఛార్జీలు ఫైనాన్స్ ఛార్జీల క్రింద మాత్రమే క్రోడీకరించబడతాయి. ఎటిఎం లలో నగదు విత్ డ్రాయల్ పైన కూడా, నగదు విత్‌డ్రాయల్ యొక్క తేదీ నుండి చెల్లింపు పూర్తిగా చేయబడే వరకూ ఫైనాన్స్ ఛార్జీలు కూడగట్టుకోబడతాయి. వర్తించే ఫైనాన్స్ ఛార్జీలు

**వర్తించే ఫైనాన్స్ ఛార్జీలు**

| | |
|---|---|
| సురక్షితం చేయబడిన క్రెడిట్ కార్డులు | ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డు కొరకు- నెలకు 2.5% లేదా సంవత్సరానికి 30% |
| | బజాజ్ ఫిన్‌సర్వ్ ఆర్‌బిఎల్ బ్యాంక్ సూపర్ కార్డుల కొరకు - నెలకు 3.33% లేదా సంవత్సరానికి 40% |
| ఇన్‌సిగ్నియా క్రెడిట్ కార్డులు | నెలకు 3.4% లేదా సంవత్సరానికి 40.8% |
| అన్ని ఇతర క్రెడిట్ కార్డులు | నెలకు 3.99% వరకూ లేదా సంవత్సరానికి 47.88%* |
| డయల్ ఫర్ క్యాష్ లోన్ ఖాతా | నెలకు 3.35% లేదా సంవత్సరానికి 40.20% |

**అన్ని ఇతర క్రెడిట్ కార్డులపై వైవిధ్యమైన ఫైనాన్స్ ఛార్జీలు**

| | |
|---|---|
| కేటగరీ - ఎ | నెలకు 3.35% లేదా సంవత్సరానికి 40.20% |
| కేటగరీ బి | నెలకు 3.45% లేదా సంవత్సరానికి 41.40% |

| | |
|---|---|
| కేటగరీ సి | నెలకు 3.65% లేదా సంవత్సరానికి 43.80% |
| కేటగరీ డి | నెలకు 3.85% లేదా సంవత్సరానికి 46.20% |
| కేటగరీ ఇ | నెలకు 3.99% లేదా సంవత్సరానికి 47.88% |

**15, మే' 2023** నుండి అమలు లోనికి వస్తూ, ఈ క్రింది ఛార్జీలు ఇతర క్రెడిట్ కార్డులు అన్నింటిపై వర్తిస్తాయి

| | |
|---|---|
| కేటగరీ - ఎ | నెలకు 3.30% లేదా సంవత్సరానికి 39.60% |
| కేటగరీ బి | నెలకు 3.75% లేదా సంవత్సరానికి 45% |
| కేటగరీ సి | నెలకు 3.99% లేదా సంవత్సరానికి 47.88% |

*గరిష్ట వడ్డీ రేటు నెలకు 3.99% లేదా సంవత్సరానికి 47.88% గా ఉంటుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ తన సంపూర్ణ విచక్షణ మేరకు క్రెడిట్ కార్డులపై వర్తించే ఫైనాన్స్ ఛార్జీలను కార్డ్ మెంబర్ యొక్క క్రెడిట్ స్కోర్, చేసిన ఖర్చులు, పరిమితి వినియోగం మరియు చెల్లింపు తీరుల ఆధారంగా మార్చవచ్చు, మార్పుచేర్పులు చేయవచ్చు మరియు తారుమారు చేయవచ్చు. వర్తించే ఫైనాన్స్ ఛార్జీల రేటులో ఏదైనా మార్పు ఉంటే, కార్డ్ మెంబరుకు వారి బిల్లింగ్ స్టేట్ మెంట్ లో తెలియజేయబడుతుంది. కార్డ్ మెంబర్ గనక తమ క్రెడిట్ కార్డ్ పై వర్తించే వడ్డీ రేటును తెలుసుకోవాలని అనుకున్న పక్షములో, కార్డ్ మెంబర్ తప్పనిసరిగా కస్టమర్ సర్వీస్ పై మమ్మల్ని చేరుకోవాల్సి ఉంటుంది (వివరాలు తర్వాతి విభాగాలలో ఇవ్వబడ్డాయి).

చెల్లింపు గడువు తేదీ లోపున బాకీ ఉన్న మొత్తమును గనక చెల్లించనట్లయితే ఫైనాన్స్ ఛార్జీ విధించబడుతుంది. మునుపు బకాయీ పడిఉన్న మొత్తాలు పూర్తిగా చెల్లించబడే సమయం వరకూ ఏపైనా చెల్లించని ఇఎంఐ లు మరియు కొత్త లావాదేవీలు (లావాదేవీ తేదీ నుండి) అన్నింటితో సహా బకాయీ ఉన్న మొత్తం సొమ్ముపై వడ్డీ విధించబడుతుంది.

కార్డ్ మెంబర్ యొక్క ప్రస్తుత మొత్తం బకాయీ ఆధారంగా, ప్రతిరోజు ఆఖరున రోజువారీ ప్రాతిపదికన వడ్డీ లెక్కించబడుతుంది.

**వడ్డీ విధింపు లెక్కింపులపై దృశ్యాత్మక వివరణ:**

బకాయీ ఉన్న మొత్తము యొక్క ఒక భాగాన్ని మాత్రమే చెల్లింపు గడువు తేదీ నాటికి చెల్లించినట్లయితే. స్టేట్‌మెంట్ తేదీ ప్రతి నెలా 2 వ తేదీ, వడ్డీ లెక్కింపు తర్వాతి పేజీలో ప్రదర్శనాత్మకంగా వివరించబడుతుంది.

**లావాదేవీలు**

| **తేదీ** | **లావాదేవీ** | **మొత్తము** |
|---|---|---|
| 12-12-2018 | ఇంటివాడుక సరుకుల కొనుగోలు | రు. 6,000/- |
| 26-12-2018 | దుస్తుల కొనుగోలు | రు. 4,000/- |
| 02-01-2019 | సభ్యత్వ రుసుము | రు. 499/- |
| 02-01-2019 | జిఎస్‌టి (GST) | రు. 89.82/- |
| 02-01-2019<br><br><br><br><br><br>10-01-2019 | స్టేట్‌మెంట్ తేదీ<br><br><br><br><br><br>హోటల్ లావాదేవీ | బాకీ ఉన్న మొత్తం సొమ్ము = రు. 10588.82<br>బాకీ ఉన్న కనీస మొత్తము = రు. 1,088.82<br>రు. 4,000/- |
| 15-01-2019 | మొబైల్ బిల్లు చెల్లింపు | రు. 2,000/- |
| 22-01-2019 | చెల్లింపు క్రెడిట్ | రు. 1,088.82/- |
| 02-02-2019 | స్టేట్‌మెంట్ తేదీ | బాకీ ఉన్న మొత్తం సొమ్ము = రు. 16,420.90<br>బాకీ ఉన్న కనీస మొత్తము = రు. 956.63 |

బాకీ ఉన్న మొత్తముపై వడ్డీ ఈ క్రింది విధంగా విధించబడుతుంది: వార్షిక వడ్డీ రేటు 47.88% గా ఉంటుంది, అది నెలకు 3.99% అవుతుంది. అందువల్ల, రోజువారీ వడ్డీ = బాకీ ఉన్న మొత్తం *(3.99%*12 నెలలు/365 రోజులు)

వడ్డీ లెక్కింపు:

| లావాదేవీ మొత్తము | వ్యవధి | రోజుల సంఖ్య | మొత్తము |
|---|---|---|---|
| రు. 6,000/- | 2018 డిసెంబర్ 12 నుండి 2019 జనవరి 01 వరకు | 21 | 165.28 |
| రు. 4,000/- | 2018 డిసెంబర్ 26 నుండి 2019 జనవరి 01 వరకు | 7 | 36.73 |
| రు. 6,000/- | 2019 జనవరి 02 వ తేదీ నుండి, 2019 జనవరి 21 వరకు | 20 | 157.41 |
| రు. 4,000/- | 2019 జనవరి 02 వ తేదీ నుండి, 2019 జనవరి 21 వరకు | 20 | 104.94 |
| రు. 4,000/- | 2019 జనవరి 10 వ తేదీ నుండి, 2019 ఫిబ్రవరి 02 వరకు | 24 | 125.93 |
| రు. 2,000/- | 2019 జనవరి 15 వ తేదీ నుండి, 2019 ఫిబ్రవరి 02 వరకు | 19 | 49.85 |
| రు. 1088.82/- చెల్లింపును సర్దుబాటు చేసిన తర్వాత రు. 9500/ - పారితోషికం (రు. 588.82 లు జిఎస్‌టి మరియు సభ్యత్వ రుసుము చెల్లింపు కొరకు ఉపయోగించుకోబడతాయి) | 2019 జనవరి 22 వ తేదీ నుండి, 2019 ఫిబ్రవరి 02 వరకు | 12 | 149.54 |
| | | విభేదించే ఫైనాన్స్ ఛార్జీలు | 202.01 |
| | | ఫైనాన్స్ ఛార్జీలు | 587.68 |
| | | జిఎస్‌టి (GST) | 142.15 |
| | | మొత్తం ఫైనాన్స్ ఛార్జీలు + జిఎస్‌టి | 931.84 |

అందువల్ల, మొత్తం వసూలు చేయబడే వడ్డీ: రు. 931.84/- (వర్తించు పన్నులతో కలుపుకొని)

*వడ్డీ మొత్తముపై వర్తించు రేటు ప్రకారము జిఎస్‌టి విధించబడుతుంది.

చెల్లించబడని ఛార్జీలు/లేవీలు/పన్నులు వడ్డీని వసూలు చేసుకోవడం /సమ్మిళితం చేసుకోవడం కోసం క్యాపిటలైజ్ చేయబడవు.

**(vi) ఆలస్యపు చెల్లింపు ఛార్జీలు**

| ఆలస్యపు చెల్లింపు రుసుము | **బకాయి ఉన్న మొత్తం సొమ్ము (రు.)** | **ఆలస్యపు చెల్లింపు రుసుము (రు.)** |
|---|---|---|
| | రు. 100 వరకూ | 0 |
| | రు. 100 పైన | బకాయి ఉన్న మొత్తంపై 12.5% పైన గరిష్టంగా రు 1300/- |

***మే 15, 2023** నుండి అమలు లోనికి వస్తూ ఈ క్రింది ఆలస్యపు చెల్లింపు ఛార్జీల వ్యవస్థ వర్తిస్తుంది.

| **ఆలస్యపు చెల్లింపు రుసుము (రు.)** | |
|---|---|
| నిల్వ బాకీ ఉన్న మొత్తంపై 12.5% | |
| కనీసం రు.5/- | గరిష్టంగా రు 1300/- |

కార్డ్ మెంబర్ చే గడువు తేదీన ఎటువంటి చెల్లింపు లేనిచో, లేదా బాకీ ఉన్న కనీస మొత్తము కంటే తక్కువ మొత్తము ("ఎంఎడి") ను చెల్లించినచో ఆలస్యపు చెల్లింపు రుసుము ("ఎల్‌పిఎఫ్") వర్తిస్తుంది.

**(i)** ప్రదర్శనాత్మక వివరణ:
ఎల్‌పిసి అసెస్‌మెంట్ తేదీనాడు, ఒకవేళ నికర చెల్లింపులు (ఏవైనా ఉంటే చెల్లింపు వెనక్కి మళ్ళింపులతో సహా) కనిష్ట నిల్వబకాయి మొత్తం కంటే తక్కువగా ఉంటే, అప్పుడు నిల్వబకాయి మొత్తంపై ఆలస్యపు చెల్లింపు ఛార్జీలు విధించబడతాయి. {నిల్వబకాయి మొత్తం = స్టేట్‌మెంట్ మొత్తం బకాయి సొమ్ము – నికర చెల్లింపులు} ఆలస్యపు రుసుము అసెస్‌మెంట్‌కు ముందు చేసిన చెల్లింపులు అన్నీ నిల్వబకాయి మొత్తాన్ని లెక్కించేటప్పుడు పరిగణించబడతాయి.

ఉదా:

| **ఎల్‌పిసి ప్రదర్శనాత్మకం - నికర చెల్లింపులు < కనీస బాకీ** | | |
|---|---|---|
| **తేదీ** | **ఈవెంట్** | **మొత్తము (రూ)** |
| 1, మే, 2022 | స్టేట్‌మెంట్ ఉత్పన్నం చేయబడింది | - |
| | బాకీ ఉన్న మొత్తం సొమ్ము | 9800.00 |
| | కనీస బాకీ | 490.00 |

| | | |
|---|---|---|
| 18వ తేదీ, మే,2022 | చేయబడిన చెల్లింపు - 1 | 300.00 |
| 19వ తేదీ, మే,2022 | చేయబడిన చెల్లింపు - 2 | 200.00 |
| 19వ తేదీ, మే,2022 | చెల్లింపు వెనుకకు | 200.00 |
| 20వ తేదీ, మే,2022 | **చెల్లింపు గడువు తేదీ** | - |
| 21వ తేదీ, మే,2022 | చేయబడిన చెల్లింపు - 3 | 100.00 |
| 23వ తేదీ, మే,2022 | రు. 9400 ల నిల్వబకాయీ మొత్తముపై మాత్రమే ఎల్‌పిసి విధించబడుతుంది | 1,175.00 + 18% జిఎస్‌టి |

**(ii)** అమ్మకాల వెనక్కి మళ్ళింపులు లేదా కార్డుదారుచే అందుకోబడిన రీఫండ్‌లు కూడా నిల్వబకాయి మొత్తాన్ని మారుస్తాయి. చెల్లింపు గడువు తేదీ (PDD) వరకూ స్వీకరించబడిన అన్ని రీఫండ్‌లు స్టేట్ మెంట్ TAD నుండి తగ్గించబడతాయి. PDD అనంతరం స్వీకరించబడిన వెనక్కి మళ్ళింపులు/రీఫండ్‌లు నిల్వబకాయి మొత్తంపై ప్రభావం చూపవు.

ఉదా:

| **నికర చెల్లింపులు < కనీస బాకీ గడువు తేదీకి ముందు రీఫండ్‌లు మరియు వెనుకకు చెల్లింపులు** | | |
|---|---|---|
| **తేదీ** | **ఈవెంట్** | **మొత్తము (రూ)** |
| 1, మే, 2022 | స్టేట్‌మెంట్ ఉత్పన్నం చేయబడింది | - |
| | బాకీ ఉన్న మొత్తం సొమ్ము | 9800.00 |
| | బాకీ ఉన్న మొత్తం సొమ్ము | 9800.00 |
| | కనీస బాకీ | 490.00 |
| 18వ తేదీ, మే,2022 | చేయబడిన చెల్లింపు | 400.00 |
| 19వ తేదీ, మే,2022 | అమ్మకాల రీఫండ్ - 1 | 200.00 |
| 20వ తేదీ, మే,2022 | **చెల్లింపు గడువు తేదీ** | - |
| 21వ తేదీ, మే,2022 | అమ్మకాల రీఫండ్ - 2 | 300.00 |
| 23వ తేదీ, మే,2022 | రు. 9200 ల నిల్వబకాయీ మొత్తముపై మాత్రమే ఎల్‌పిసి విధించబడుతుంది | 1,150.00 + 18% GST |

(iii) మునుపటి విడత లావాదేవీల కోసం లేవనెత్తబడిన వివాదాలు మరియు ప్రస్తుత విడతలో కస్టమర్లకు అనుకూలంగా విడుదల చేయబడినవి ఆలస్యపు రుసుము మదింపు కోసం పరిగణించబడే నిల్వ బకాయి మొత్తాన్ని తగ్గిస్తాయి. ప్రస్తుత విడత లావాదేవీల కోసం లేవనెత్తబడిన వివాదాలు మరియు కస్టమర్ల మధ్య పరిష్కరించబడని వాటికి అనుకూలంగా, నిల్వబకాయి మొత్తంపై ఎటువంటి ప్రభావాన్ని చూపవు (దీనిపై ఆలస్యపు రుసుము అంచనా వేయబడుతుంది).

(iv) ఈఎంఐ మార్పిడులు మరియు రద్దులు కూడా నిల్వబకాయి మొత్తంపై ప్రభావం చూపుతాయి. మునుపటి విడత లావాదేవీల ఈఎంఐ మార్పిడులు నిల్వబాకీ ఉన్న మొత్తాన్ని తగ్గిస్తాయి, కాగా మునుపటి విడత లావాదేవీల యొక్క ఈఎంఐ రద్దు నిల్వ బకాయీ మొత్తాన్ని పెంచుతుంది, దానిపై ఆలస్యపు రుసుము మదింపు చేయబడుతుంది.

ఒక క్రెడిట్ కార్డు ఖాతా మూడు రోజులకు మించి 'గత బకాయీ' గా నిలిచి ఉంటే మాత్రమే ఆలస్యపు చెల్లింపు ఛార్జీలు విధించబడతాయి. అయినప్పటికీ 'గత బకాయీ రోజుల' సంఖ్య మరియు ఆలస్యపు చెల్లింపు ఛార్జీలు చెల్లింపు గడువు తేదీ నుండి లెక్కించబడతాయి.

## (vii) పరిమితి దాటిన రుసుము / అపరాధ రుసుము

అంతర్గత రిస్క్ పాలసీ మరియు స్పష్టమైన కస్టమర్ సమ్మతికి లోబడి కేటాయించబడిన క్రెడిట్ పరిమితిని మించిపోయే నిర్దిష్ట లావాదేవీలను బ్యాంకు ఆమోదించవచ్చు. ఒకవేళ అటువంటి పరిమితిని మించిన లావాదేవీల కారణంగా బాకీ పడిఉన్న మొత్తం క్రెడిట్ పరిమితిని మించి ఉంటే, పరిమితిని మించినందుకు రుసుము పరిమితిని మించిన మొత్తంలో 2.5% లేదా రూ. 500, ఏది ఎక్కువైతే అది అక్టోబర్ 09, 2023 నుండి అమలు లోనికి వచ్చేలా విధించబడుతుంది.

ఫీజులు, ఛార్జీలు లేదా వడ్డీని చెల్లించని కారణంగా ఒకవేళ కార్డు ఖాతా గనక పరిమితిని దాటి వెళితే, అప్పుడు పరిమితిని దాటిన అపరాధ రుసుము విధించబడుతుంది.

| | |
|---|---|
| పరిమితిదాటినందుకు అపరాధరుసుము (బాకీ మొత్తము గనక క్రెడిట్ పరిమితిని దాటితే విధించబడుతుంది) | పరిమితిదాటిన మొత్తం యొక్క 2.5%, కనీసం రు.500కు లోబడి ఉంటుంది (అక్టోబర్ 09, 2023 నుండి అమలు) |

## (B) విత్‌డ్రాయల్ పరిమితులు

### (i) క్రెడిట్ పరిమితి

క్రెడిట్ పరిమితి మరియు నగదు విత్‌డ్రాయల్ పరిమితులు అనేవి కార్డును అందజేసే సమయములో తెలియజేయబడిన గరిష్ట కేటాయింపు పరిమితులు మరియు మీ కార్డు ఖాతాలన్నింటి వ్యాప్తంగా వాడకం కోసం అందుబాటులో ఉన్న నెలవారీ స్టేట్‌మెంట్ల పైన కూడా సూచించబడి ఉంటాయి. అన్ని లావాదేవీలు, రుసుము, మరియు ఛార్జీలను కలుపుకొని మీ మొత్తం బకాయి ఈ పరిమితికి మించి పోకూడదు. యాడ్-ఆన్ కార్డ్ మెంబర్ అదే పరిమితిని పంచుకుంటారు. ఒకవేళ కార్డ్ మెంబర్ గనక కార్డుపై మొత్తం క్రెడిట్ పరిమితి లోపున ఏదైనా లోన్ తీసుకొని ఉన్న పక్షములో, బకాయి పడి ఉన్న లోన్ మొత్తము కూడా మొత్తం క్రెడిట్ పరిమితి నుండి తగ్గించుకోబడుతుంది.

### (ii) లభ్యతలో ఉన్న క్రెడిట్ పరిమితి

ఏ సమయములోనైనా అందుబాటులో ఉండే క్రెడిట్ పరిమితి అనేది, కేటాయించబడిన మొత్తం క్రెడిట్ పరిమితి మరియు ఆ సమయానికి కార్డుపై వినియోగించుకోబడిన పరిమితి మధ్య వ్యత్యాసముగా ఉంటుంది. ప్రతి కార్డుదారుకు క్రెడిట్ మరియు నగదు పరిమితులు మారుతూ ఉంటాయి మరియు కార్డుదారుకు పంపించబడే నెలవారీ స్టేట్‌మెంట్‌లో అది వెల్లడి చేయబడుతుంది.

### (iii) నగదు విత్‌డ్రాయల్ పరిమితి

(a) బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు మీ క్రెడిట్ మరియు నగదు ఉపసంహరణ పరిమితిని నిర్ణయిస్తుంది మరియు అదే విషయాన్ని కార్డ్ క్యారియర్‌లో మరియు నెలవారీ స్టేట్‌మెంట్‌లలో కమ్యూనికేట్ చేస్తుంది. కార్డ్ ఖాతాపై మంజూరు చేయబడిన క్రెడిట్ పరిమితి బ్యాంక్ యొక్క పాలసీల ప్రకారం సమీక్ష ఆధారంగా ఎప్పటికప్పుడు సమయానుగుణంగా సవరించబడవచ్చు. మీ కార్డు ఖాతాలన్నింటి వ్యాప్తంగా మొత్తం క్రెడిట్ పరిమితి మరియు లభించే క్రెడిట్ పరిమితి స్టేట్‌మెంట్ లో కనబరచబడి ఉంటుంది మరియు మీ యాడ్-ఆన్ కార్డులతో సహా మీ కార్డు ఖాతాలన్నింటి వ్యాప్తంగా ఉపయోగించడానికి అందుబాటులో ఉంటుంది. కార్డ్ పరిమితిని మించిన ఎటువంటి అధీకరణలను అనుమతించక పోవడం తప్ప బ్యాంకుకు మరో గత్యంతరం ఉండదు.

(b) ఒకవేళ మీ కార్డు గనక రద్దు చేయబడితే క్రెడిట్ పరిమితి మరియు కార్డు ఖాతా రద్దు అవుతుంది.

(c) మీరు నెలవారీ స్టేట్‌మెంట్ ప్రకారం చెల్లించాల్సిన

మొత్తానికి మించి అదనంగా చెల్లించిన సందర్భంలో, మీరు క్రెడిట్ బ్యాలెన్స్‌పై వడ్డీకి అర్హులు కాబోరు మరియు అది తదుపరి నెలవారీ స్టేట్‌మెంట్‌లలో, బాకీ పడి చెల్లించాల్సిన మొత్తముపై సర్దుబాటు చేసుకోబడుతుంది.

## (C) బిల్లింగ్

### (i) బిల్లింగ్ స్టేట్‌మెంట్లు

ఆర్‌బిఎల్ బ్యాంక్, కార్డ్ మెంబర్ యొక్క రిజిస్టర్డ్ ఇమెయిల్ చిరునామాపై లేదా తపాలా చిరునామాకు, క్రెడిట్ చేయబడిన చెల్లింపుల యొక్క వివరాలతో నెలవారీ స్టేట్‌మెంట్ మరియు చివరి స్టేట్‌మెంట్ తేదీ నుండి ఇప్పటివరకు కార్డ్ మెంబర్ యొక్క ఖాతాకు డెబిట్ చేయబడిన లావాదేవీలను పంపిస్తుంది.

ఒకవేళ కార్డ్ మెంబర్ యొక్క కమ్యూనికేషన్ చిరునామాలో ఏదైనా మార్పు ఉన్న పక్షములో, క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్లు అన్నింటినీ క్రమం తప్పకుండా సకాలములో అందుకొనేలా చూసుకోవడానికై వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ ను సంప్రదించాల్సిందిగా కార్డ్ మెంబర్ కు సలహా ఇవ్వబడుతోంది.

### (ii) చెల్లించాల్సి ఉన్న కనీస మొత్తము

బకాయీ ఉన్న కనీస మొత్తము లేదా ఎంఎడి అనేది, మీ కార్డు ఖాతాను మంచి క్రెడిట్ స్థాయిలో నిలిపి ఉంచడానికి మీరు చెల్లించవలసి ఉన్న కనీస మొత్తముగా ఉంటుంది. ఎంఎడి అనేది, మొత్తం జిఎస్‌టి + ప్రస్తుత నెల ఈఎంఐ బాకీలు + 100% రుసుము/ ఛార్జీలు + [గరిష్టంగా{5% (చిల్లర ఖర్చులు, నగదు అడ్వాన్సు, వడ్డీ) లేదా రు. 200)] + మునుపటి చెల్లించబడని ఎంఎడి (ఏదైనా ఉంటే)మొత్తముగా లెక్కించబడుతుంది. **ప్లాటినం అడ్వాంటేజ్ సూపర్ కార్డ్ తప్ప అన్ని కార్డులకూ, దానికైతే 20%.** కార్డ్ మెంబర్ గనక మొత్తం బాకీపడి ఉన్న మొత్తములో ఒక భాగం లేదా ఎంఎడి (ఎటువంటి పరిస్థితుల్లోనూ ఎంఎడి కి తక్కువ కాకుండా) డిపాజిట్ చేసిన పక్షములో, చెల్లించవలసియున్న బకాయీ నిల్వ మొత్తము తదుపరి స్టేట్‌మెంట్లకు తీసుకువెళ్ళబడుతుంది. ఇందుకు, పూర్తి మరియు అంతిమ చెల్లింపు యొక్క తేదీ వరకూ ఆ మొత్తానికి ఫైనాన్స్ ఛార్జీలు పడతాయి. కనీసం ఎంఎడి కొరకు చెల్లింపు అందని పక్షములో, ఆ ఖాతా ఆర్థిక అపరాధమైనదిగా బ్యూరోకు రిపోర్టు చేయబడుతుంది.

**దయచేసి గమనించండి: ప్రతి నెలా బాకీఉన్న కనీస మొత్తమును చెల్లించడం అనేది కార్డ్ మెంబర్ యొక్క బకాయి ఉన్న నిల్వమొత్తంపై పర్యవసానాత్మక వడ్డీ చెల్లింపుతో సుదీర్ఘకాలం పాటు తిరిగి చెల్లింపులు చేస్తూనే ఉండాల్సి వస్తుంది.**

**ప్రదర్శనాత్మక వివరణ:** ఒకవేళ ఒక కార్డ్ మెంబర్ గనక రు. 5000/- ఖర్చు చేసి మరియు ప్రతినెలా కనీస బకాయి మొత్తమును చెల్లించినట్లయితే, అప్పుడు బకాయి ఉన్న నిల్వమొత్తంపై పర్యవసానాత్మక వడ్డీ చెల్లింపుతో తిరిగిచెల్లింపు దాదాపుగా 6 సంవత్సరాల పాటు కొనసాగేందుకు దారితీయవచ్చు. కాబట్టి, నగదు ఎప్పుడు చేతిలో ఉన్నా, కార్డ్ మెంబర్ కేవలం కనీస బకాయి ఉన్న మొత్తము కంటే గణనీయంగా ఎక్కువ మొత్తాన్ని చెల్లించివేయాలి.

ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత విచక్షణ ప్రకారం, ఏ సమయములోనైనా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా, ఎవరైనా కార్డ్ మెంబర్‌కైనా సంబంధించి, ఇంతకు మునుపటి క్లాజులలో వివరించబడినట్లుగా ఎంఎడి ని మాత్రమే చెల్లించే ఆప్షన్ ని వెనక్కి తీసుకుంటుంది. ఆర్ బిఎల్ బ్యాంక్ చే ఇతరత్రా అంగీకరించబడి ఉంటే తప్ప, ఈ క్రింది క్రమములో పేర్కొనబడిన మొత్తాలపై కార్డ్ మెంబర్ నుండి అందుకోబడిన ఏపైనా చెల్లింపులు (ఉన్నతీకరణ కేసులకు అర్హత పొందని NPA ఖాతాలలో రికవరీతో సహా):

(i) పన్నులు
(ii) ఇఎంఐ (EMI)
(iii) రుసుములు మరియు ఛార్జీలు
(iv) వడ్డీ ఛార్జీలు
(v) చిల్లర కొనుగోళ్ళు మరియు నగదు
విత్‌డ్రాయల్స్ కొరకు చెల్లింపు;

పైన ఇందులో పేర్కొనబడినది ఏది ఎలా ఉన్నప్పటికిన్నీ: (i) ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత విచక్షణ మేరకు, అట్టి చెల్లింపులను ఆర్‌బిఎల్ బ్యాంక్ నుండి కార్డ్ మెంబర్ చే పొందబడిన ఇతర సౌకర్యాలకు సంబంధించి కార్డ్ మెంబర్ చే చెల్లించబడవలసియున్న బకాయిలు, ఏపైనా ఉంటే, వాటికి సర్దుబాటు చేసుకోవచ్చు; (ii) అట్టి సర్దుబాటు యొక్క క్రమమును ఆర్‌బిఎల్ బ్యాంక్ తన విచక్షణ మేరకు మార్పుచేర్పులు చేయవచ్చు. మొత్తాలపై అట్టి సర్దుబాటు

తర్వాత మిగిలియున్న అదనపు మొత్తాలు, ఏవైనా ఉంటే, ఆ మొత్తాలపై వాటి సర్దుబాటును ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఉత్పన్నం చేయబడే తక్షణ తదుపరి స్టేట్‌మెంట్లలో పేర్కొనవలసి ఉంటుంది.

### (iii) చెల్లింపు యొక్క పద్ధతి

కార్డ్ ఖాతాకు చేసే చెల్లింపులను ఈ క్రింది మార్గాలలో దేని ద్వారా అయినా చేయవచ్చు:

### (A) ఒక్కసమయపు చెల్లింపు ద్వారా:

**చెల్లింపు చేయడానికి సౌకర్యవంతమైన మార్గాలు**

**ఆన్‌లైన్ కార్డు చెల్లింపు**

- rblbank.com సందర్శించండి, ‘లాగిన్” పై క్లిక్ చేయండి, తర్వాత ‘క్రెడిట్ కార్డులు’ దిగువన ‘ఆన్‌లైన్ కార్డ్ పేమెంట్ (త్వరిత బిల్లు చెల్లింపు)’ పై క్లిక్ చేయండి, లేదా
- త్వరిత ప్రాప్యత కొరకు ఈ దిగువన ఇవ్వబడిన క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి:

**NEFT చెల్లింపు**

NEFT బదిలీ మొదలుపెట్టడానికై మీ ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఒక పేయీ గా చేర్చండి.

పేయీ (చెల్లించబడువారి) పేరు: కార్డు పైన గల పేరు
పేయీ ఖాతా నంబరు: క్రెడిట్ కార్డు నంబరు
బ్యాంక్ పేరు: ఆర్‌బిఎల్ బ్యాంక్
ఐఎఫ్ఎస్‌సి కోడ్: RATNØCRCARD
బ్రాంచ్ యొక్క స్థానము: ఎన్‌ఓసి గోరేగాంవ్, ముంబై

**ఆర్‌బిఎల్ మైకార్డ్ మొబైల్ యాప్ ఉపయోగించుట**

ఆర్‌బిఎల్ మైకార్డ్ మొబైల్ యాప్ ద్వారా చెల్లింపును మొదలు చేయండి
డౌన్‌లోడ్ చేసుకోవడానికి MyCardto 5607011పై SMS చేయండి.

**చెక్కును ఉపయోగించుట**

- ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డ్ <16 అంకెల కార్డ్ నం.> తరఫున మీ చెక్కును సమీప ఆర్‌బిఎల్ బ్యాంక్ శాఖలో వేయండి
- ప్రత్యామ్నాయంగా, మీ చెక్కులను ఈ చిరునామాకు కొరియర్ చేయండి: ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, యూనిట్: 306-311, 3 వ ఫ్లోర్, JMD మెగాపోలిస్, సోహ్నా రోడ్, సెక్టార్ 48, గుర్‌గాంవ్ - 122 018, హర్యానా.

**మీ కార్డు చెల్లింపులు చేయడంపై మరిన్ని వివరాల కొరకు rblbank.com ను సందర్శించండి.**

### (B) కాలానుగత చెల్లింపుల ద్వారా:

కార్డ్ మెంబర్ తమ క్రెడిట్ కార్డ్ పై స్థాయీ సూచన (ఎస్ఐ)/నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌస్ (న్యాచ్) కొరకు ఎంచుకోవచ్చు. బకాయీ ఉన్న మొత్తం సొమ్ము (టిఎడి) లేదా కనీస బాకీ మొత్తము (ఎంఎడి) కొరకు ఎస్ఐ/న్యాచ్ ఉండవచ్చు. ఎస్ఐ/న్యాచ్ అమలు కొరకు వర్తించే మొత్తము ఆఖరి స్టేట్‌మెంట్ /బిల్లును అందుకున్న తర్వాత, చెల్లింపు గడువు స్థితికి ముందు ఒక పని దినము వరకూ క్రెడిట్లు (కస్టమర్ చేసిన చెల్లింపులు, మర్చంట్

రీ-ఫండ్ లు, రివార్డ్ రిడెంప్షన్ క్రెడిట్/క్యాష్‌బ్యాక్, ఛార్జ్ రివర్సల్ మొ, ఏపైనా ఉంటే) మరియు డెబిట్లు (చెల్లింపు రివర్సల్స్) కొరకు తదనంతరం లెక్కించేదిగా ఉంటుందని గమనించాల్సి ఉంటుంది. ఎస్ఐ/న్యాచ్ అమలు అనేది ఎంఎడి యొక్క కనీసం పైన గానీ లేదా టిఎడి మరియు క్రెడిట్లు అమలు అయ్యే వాటి మధ్య లాజిక్ పై పని చేస్తుంది.

కస్టమర్ మొదలుపెట్టిన చెల్లింపులు ఎస్ఐ అమలు యొక్క మొత్తమును నిర్ణయించడంలో ముఖ్య పాత్రను పోషిస్తాయి.

- మొత్తం బకాయీ సొమ్ము మరియు క్రెడిట్లు/డెబిట్ల (చెల్లింపులను కలిగి ఉన్నవి) యొక్క నికరం మొత్తం బకాయీ సొమ్ముకు సమానంగా లేదా అంతకంటే తక్కువ ఉన్న సందర్భములో, ఎంఎడి మరియు అందుకున్న చెల్లింపు మధ్య నిఖర వ్యత్యాసము గనక ఒకవేళ రు. జీరో కంటే పెద్దది అయితే ఆ వ్యత్యాసానికి ఎస్ఐ/న్యాచ్ అమలు చేయబడుతుంది. సున్నా.

న్యాచ్ /ఎస్ఐ చే చెల్లింపుల విషయములో, ఒకవేళ చెల్లింపు గడువు తేదీ గనక ఒక శెలవు దినమై ఉంటే, మునుపటి పనిదినము రోజున న్యాచ్ /ఎస్ఐ సమర్పించబడుతుంది. చెల్లింపు గడువు తేదీ నాటికి నిధులు గ్రహించబడేలా చూసుకోవడానికి గాను చెక్కు ద్వారా చేసే చెల్లింపులను కనీసం 3 రోజుల ముందుగా చేయాల్సి ఉంటుంది.

ఒకపేళ చెల్లింపు సూచన (న్యాచ్ /ఎస్ఐ) గనక ఎంఎడి కొరకు అయి ఉంటే, అప్పుడు-

| చెల్లింపు సూచన రకం | సన్నివేశములు | టిఎడి (TAD) | ఎంఎడి (MAD) | కస్టమరుచే చేయబడే చెల్లింపు | ఎస్ఐ/న్యాచ్ అమలు చేయడం |
|---|---|---|---|---|---|
| ఎంఎడి (MAD) | A | 2,000 | 200 | 0 (చెల్లింపు లేదు) | 200 |
| ఎంఎడి (MAD) | B | 2,000 | 200 | 100 (చెల్లింపు < ఎంఎడి) | 100 |
| ఎంఎడి (MAD) | C | 2,000 | 200 | 200 (చెల్లింపు =ఎంఎడి) | 0 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎంఎడి (MAD) | D | 2,000 | 200 | 400 | 0 |
| ఎంఎడి (MAD) | E | 2,000 | 200 | 1,600 | 0 |
| ఎంఎడి (MAD) | F | 2,000 | 200 | 1,900 | 0 |
| ఎంఎడి (MAD) | G | 2,000 | 200 | >=2,000 | 0 |

ఒకవేళ చెల్లింపు సూచన (న్యాచ్ /ఎస్ఐ) గనక టిఎడి కొరకు అయి ఉంటే, అప్పుడు-

| **చెల్లింపు సూచన రకం** | **సన్నివేశములు** | **టిఎడి (TAD)** | **ఎంఎడి (MAD)** | **కస్టమరుచే చేయబడే చెల్లింపు** | **ఎస్ఐ/ఇసిఎస్ అమలుచేయు మొత్తము** |
|---|---|---|---|---|---|
| టిఎడి (TAD) | A | 2,000 | 200 | 0 (చెల్లింపు లేదు) | 2,000 |
| టిఎడి (TAD) | B | 2,000 | 200 | 500 (చెల్లింపు < ఎంఎడి) | 1,500 |
| టిఎడి (TAD) | C | 2,000 | 200 | 1,500 (చెల్లింపు= ఎంఎడి) | 500 |
| టిఎడి (TAD) | D | 2,000 | 200 | >=2,000 | 0 |

**దయచేసి గమనించండి:** ఒకవేళ కార్డ్ మెంబర్ గనక ప్రవాస భారతీయుడి (ఎన్ఆర్ఐ) స్థితిని కలిగి ఉంటే, అప్పుడు అతని/ఆమె యొక్క క్రెడిట్ కార్డ్ ఖాతాకు చేయబడే చెల్లింపులు అన్నీ అతని/ఆమె యొక్క నాన్-రెసిడెంట్ బ్యాంకింగ్ ఖాతా నుండి ఉండేలా అతడు/ఆమె చూసుకోవాల్సి ఉంటుంది. ఏదైనా ఇతర రూపములో చెల్లింపు భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల అతిక్రమణగా పరిగణించబడుతుంది మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఆ వెంటనే, నోటీసు ఇవ్వకుండానే కార్డును బ్లాక్ చేయుటకు లేదా మూసివేయుటకు సంపూర్ణ హక్కును కలిగి ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు దయచేసి కార్డ్ మెంబర్ షరతులు మరియు నిబంధనలు చదవండి.

### (iv) బిల్లింగ్ వివాదాల పరిష్కారము

ఒకవేళ కార్డ్ సభ్యుడు గనక స్టేట్‌మెంటులో సూచించబడిన ఛార్జీలతో సమ్మతి వహించని పక్షములో, ఆ విషయాన్ని స్టేట్ మెంట్ జారీ చేయబడిన 30 రోజులలోపు వ్రాతపూర్వకంగా ఆర్‌బిఎల్ బ్యాంక్‌కు తెలియజేయాలి అందుకు విఫలమైన పక్షములో స్టేట్‌మెంట్ యందు సూచించబడిన అన్ని ఛార్జీలు సక్రమంగా ఉన్నాయని భావించడం జరుగుతుంది.

మా వెబ్‌సైట్ పై (https://rblbank.com/download-forms/credit-cards) వద్ద అందుబాటులో ఉండే వివాద ఫారమును కార్డ్ మెంబర్ సంతకం చేసి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఇమెయిల్ చేయవచ్చు లేదా పంపించవచ్చు.

ఒకవేళ పైన చెప్పబడిన అవకతవకలు గనక ప్రాథమికంగా చట్టబద్ధమైనవిగా బ్యాంకుచే కనుగొనబడిన పక్షములో, బ్యాంకుచే తనకు పూర్తిగా మరియు అంతిమంగా సంతృప్తి కలిగేలా తదనంతర దర్యాప్తులు పూర్తి చేయబడే వరకూ బ్యాంకు తాత్కాలిక ప్రాతిపదికన ఛార్జీని వెనక్కి మళ్ళించవచ్చు. బ్యాంకుచే నిర్వహించబడిన సదరు పరిశోధనలు గనక అటువంటి (అవకతవకల) ఛార్జీల చెల్లింపు బాధ్యత సదరు కార్డ్‌మెంబర్(ల)కు కూడగట్టబడుతుందని సూచించినట్లయితే, అప్పుడు ఆ ఛార్జీ తదుపరి స్టేట్‌మెంట్‌లో పునరుద్ధరించబడుతుంది మరియు ఇక్కడ పైన సూచించబడిన ఛార్జీలకు అనుగుణంగా బ్యాంకుచే రుసుములు/ ఛార్జీలు క్లెయిము చేయబడతాయి. ఇందులో 16 లోని నిబంధనలు ఏవి ఎలా ఉన్నప్పటికిన్నీ, బ్యాంకు సదరు కార్డ్ మెంబర్ (ల) కు బ్యాంకుచే నిర్వహించబడిన దర్యాప్తుల యొక్క ఫలితాలను తెలియజేయడంలో 60 రోజుల కాలవ్యవధిని దాటిపోదు.

"మోసము"గా వివాదాస్పదం చేయబడిన లావాదేవీల కోసం, ఎటువంటి ఛార్జీలు విధించబడవు మరియు వివాదం పరిష్కరించబడే వరకూ క్రెడిట్ బ్యూరోలకు రిపోర్టు చేయడాన్ని బ్యాంకు నిలిపివేస్తుంది.

**విజ్ఞప్తి పరిష్కార ప్రక్రియ**

ఏవైనా విచారణలు మరియు/లేదా సమస్యల పరిష్కారం కోసం కార్డ్ మెంబర్ ఈ క్రింది కమ్యూనికేషన్ మార్గాలలో దేని ద్వారానైనా బ్యాంకును సంప్రదించవచ్చు.

**లెవెల్ -I:**

మీరు మా కస్టమర్ కేర్ నంబర్ **022-6232 7777** లేదా **1800 1219050** పై మాకు కాల్ చేయవచ్చు లేదా **cardservices@rblbank.com** పై మాకు ఇమెయిల్ చేయవచ్చు. బజాజ్ ఫిన్‌సర్వ్ ఆర్‌బిఎల్ బ్యాంక్ సూపర్ కార్డుల కొరకు **022-7119 0900** పై కాల్ చేయండి లేదా **supercardservice@rblbank.com** పై మాకు ఇమెయిల్ చేయండి

లేదా మీ కార్డు నంబరు వివరాలతో మాకు ఈ చిరునామాపై వ్రాయవచ్చు:

కార్డ్ సర్వీసెస్, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్., యూనిట్ నం 306-311, 3 వ ఫ్లోర్, JMD మెగాపోలిస్, సోహ్నా రోడ్, సెక్టార్ - 48, గుర్‌గాంవ్, హర్యానా- 122018. మీ ప్రశ్న స్వభావము మరియు పరిష్కారం మరియు సమాచారం తెలియజేయడానికి అవసరమయ్యే సమయం ఆధారంగా మీ లేఖ లేదా ఇమెయిల్ అందిన 10 రోజుల లోపున మేము మీకు సమాధానం ఇస్తాము. మీ సమస్యలను పరిష్కరించడానికి మాకు సహాయపడేందుకు గాను, మాకు వ్రాసేటప్పుడు దయచేసి మాకు ఈ క్రింది వివరాలను అందించండి:

1. మీ పూర్తి పేరు
2. మీ సంప్రదింపు వివరాలు (చిరునామా, టెలిఫోన్ నంబరు మరియు ఇమెయిల్)

మీ సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించడానికి గాను దయచేసి ఇంతకు ముందు మీ సంభాషణలో మీకు ఇవ్వబడియున్న రెఫరెన్స్ నంబరును మీ ఖాతా నంబరు/క్రెడిట్ కార్డు నంబరుతో సహా కనబరచండి.

**లెవెల్ -II:**

ఇవ్వబడిన పరిష్కారముతో మీరు గనక సంతృప్తి చెందని పక్షములో, మీరు **headcardservice@rblbank.com** కి మెయిల్ చేయవచ్చు. మీ కార్డు నంబరును మరియు లెవెల్ 1 వద్ద ఇవ్వబడిన సూచిక నంబరును కనబరచండి. 10 రోజుల లోపున సమాధానం ఇవ్వబడుతుంది.

మీరు హెడ్ - కార్డ్స్ సర్వీసెస్ వారికి, హెడ్ - కార్డ్స్ సర్వీసెస్, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, కార్డ్స్ ఆపరేటింగ్ సెంటర్ - సిఓసి, జెఎండి మెగాపోలిస్, యూనిట్ నం 306-311 - 3 వ ఫ్లోర్, సోహ్నా రోడ్, సెక్టార్ 48, గుర్‌గాంవ్, హర్యానా 122018 చిరునామాకు వ్రాయవచ్చు.

**లెవెల్ -III:**

మీకు ఇవ్వబడిన సమాధానం పట్ల మీరు ఇంకనూ సంతృప్తి చెందకపోతే, లేదా 10 రోజుల లోపున మీకు ఎటువంటి సమాధానం అందకపోతే, మీరు ప్రధాన నోడల్ అధికారి శ్రీ వికాస్ నిగమ్ గారిని ఈ క్రింది చిరునామా వద్ద సంప్రదించవచ్చు:
వీరికి:

ప్రధాన నోడల్ అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ - శ్రీ వికాస్ నిగమ్ - 022-71432700 పై కాల్ చేయండి, మెయిల్ చేయు చిరునామా: ఆర్‌బిఎల్ బ్యాంక్, JMD మెగాపోలిస్, యూనిట్

నం 306-11, 3 వ ఫ్లోర్, సోహ్నా రోడ్, సెక్టార్ 48, గుర్‌గాంవ్, హర్యానా - 122018 principalnodalofficer@rblbank.com.

మీ సంతృప్తి మేరకు 10 పనిదినముల లోపున సమస్యను పరిష్కరించడానికి మా ప్రధాన నోడల్ అధికారి కృషి చేస్తారు. ఒకవేళ ఫిర్యాదును పరీక్షించడానికి మరింత ఎక్కువ సమయం అవసరమైన పక్షములో, సమాధానమివ్వడానికి ఎక్కువ సమయం కావలసియున్న అవసరాన్ని వివరిస్తూ ఫిర్యాదు అక్నాలెడ్జ్ చేయబడుతుంది.

**లెవెల్ -IV:**

ఒకవేళ ప్రధాన నోడల్ అధికారి నుండి సమాధానం మీ విజ్ఞప్తిని ప్రస్తావించుటలో విఫలమైతే, లేదా 10 రోజుల లోపున మీకు ప్రధాన నోడల్ అధికారి నుండి ఎటువంటి సమాధానం అందకపోతే, మీరు రిజర్వ్ బ్యాంక్ సమీకృత అంబుడ్స్‌మన్ పథకము, 2021 (RBIOS, 2021) యొక్క నిబంధనల క్రింద రిజర్వ్ బ్యాంక్ సమీకృత అంబుడ్స్‌మన్ వారికి వ్రాసుకోవచ్చు.

రిజర్వ్ బ్యాంక్ సమీకృత అంబుడ్స్‌మన్ యొక్క మరిన్ని వివరాల కోసం దయచేసి సందర్శించండి rblbank.com/banking-ombudsman

ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డుల యొక్క కస్టమర్ నష్టపరిహార పాలసీని rblbank.com/pdf-pages/bank-policies వద్ద చూడవచ్చు

**(D) వైఫల్యము మరియు సందర్భపరిస్థితులు**

**(i) ఒక కార్డుదారును వైఫల్యదారుగా రిపోర్టు చేయుటకు నోటీసు వ్యవధితో సహా పద్ధతి**

వైఫల్యము కలిగిన పక్షములో, క్రెడిట్ కార్డ్ ఖాతాపై ఏదైనా బకాయీ ఉన్న మొత్తాన్ని పరిష్కరించుటకై ఈ క్రింది వాటిలో ఏ రూపమునైనా ఉపయోగించి ఎప్పటికప్పుడు కార్డ్ మెంబర్ కు రిమైండర్లు పంపించబడతాయి: పోస్టు ద్వారా, టెలిఫోన్, ఇ-మెయిల్, సంక్షిప్త సందేశం ద్వారా మరియు /లేదా జ్ఞాపకం, ఫాలో-అప్ చేయుటకు మరియు బకాయిలను వసూలు చేసుకోవడానికి తృతీయ పక్షాలను నియోగించడం జరుగుతుంది. అలా నియమించబడిన ఏదైనా తృతీయ పక్షం, ఎప్పటికప్పుడు వర్తించునట్లుగా అప్పు వసూలుపై ప్రవర్తనా నియమావళికి సంపూర్ణంగా కట్టుబడి ఉండాలి. ఈ క్రింది ఘటనలలో ఒకటి లేదా అంతకు మించి జరిగినచో, వైఫల్యము ఘటనగా అవుతుంది

మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణపై క్రెడిట్ కార్డు సౌకర్యమును ఉపసంహరించుకోవచ్చు. వైఫల్యము యొక్క ఘటనలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

a. బ్యాంకుకు బకాయీ ఉన్న ఏదైనా మొత్తమును పేర్కొనబడిన 180 రోజుల వ్యవధి లోపున చెల్లించుటలో కార్డ్ మెంబర్ పదేపదే విఫలం కావడం;

b. కార్డ్ మెంబర్ ఒప్పందము ప్రకారము కర్తవ్యబాధ్యతలను నిర్వర్తించుటలో కార్డ్ మెంబర్ విఫలమగుట;

c. బ్యాంకుకు అందజేయబడిన ఏవైనా చెక్కులు మరియు/లేదా న్యాచ్/ స్థాయీ సూచనలు వాటిని సమర్పించిన/చేయబడిన మీదట ఏ కారణము చేతనైనా నగదు కాకుండుట/ పనిచేయకుండుట.

d. బ్యాంకుకు పంపించబడిన ఆదాయం మరియు/లేదా గుర్తింపు కాగితాలు/ పత్రాలు సరియైనవి కాకపోవడం, అసంపూర్ణమైనవి మరియు లేదా తప్పుడు మోసపూరిత సమాచారముతో కూడి ఉండడంతో సహా దానికే పరిమితం కాకుండా కార్డ్ మెంబర్ చే చేయబడిన ఏదైనా విజ్ఞప్తి సరియైనది కాకపోవడం, తప్పుడు అసంపూర్ణం మరియు/లేదా మోసపూరిత సమాచారముగా ఋజువు కావడం.

**(ii) డిఫాల్ట్ రిపోర్టును ఉపసంహరించుకోవడానికి పద్ధతి మరియు బకాయిలు పరిష్కరించబడిన తర్వాత డిఫాల్ట్ రిపోర్టును ఉపసంహరించుకోదగినట్టి కాలవ్యవధి:**

a. ప్రశ్నార్ధకమైన వైఫల్యదారు బ్యాంకుకు అతను మొత్తం బాకీపడియున్న బకాయిలు లిక్విడేట్ చేసి ఉండటం లేదా అతని బకాయిలను తీర్చివేసి ఉండటం.

b. కార్డ్ మెంబర్ ను డిఫాల్ట్ రిపోర్టు నుండి తొలగించవలసిందిగా బ్యాంకుకు సూచిస్తూ బ్యాంక్ చే లేదా బ్యాంక్ పై దాఖలు చేయబడిన న్యాయబద్ధమైన దావాలో బ్యాంకుకు వ్యతిరేకంగా కోర్టు తీర్పును అందుకొని ఉండటం. విడివిడిగా చేసిన సమీక్షల ఆధారంగా ఒక్కో కేసును బట్టి నిర్ణయాలు తీసుకోబడతాయి.

**(iii) డిఫాల్ట్ విషయములో వసూలు చేసుకునే పద్ధతి:**

డిఫాల్ట్ యొక్క ఉదంతములో, ఎప్పటికప్పుడు సవరణలు చేయబడిన ఆర్బిట్రేషన్ మరియు కన్సిలేషన్ చట్టము, 1996 యొక్క నిబంధనల క్రింద బ్యాంక్ యొక్క హోదా పొందిన అధికారిచే నియమించబడిన ఒక మధ్యవర్తిత్వ ప్రతిపత్తికి వివాదాన్ని చేరవేయడం ద్వారా ఆ మొత్తాన్ని బ్యాంకు వసూలు చేసుకోవచ్చు. మధ్యవర్తిత్వ/రాజీ వ్యవహారాల స్థానము ఢిల్లీ, ఇండియా అయి ఉంటుంది.

మధ్యవర్తిత్వ వ్యవహారాల ఉత్తర్వులు ఇంగ్లీష్ భాషలో ఉంటాయి. వార్షిక రుసుములు మరియు/లేదా ఇతర ఛార్జీలు ఏవీ ప్రో-రేటా ప్రాతిపదికన తిరిగి చెల్లించబడవు.

**(iv) కార్డు మెంబర్ యొక్క మరణము/ శాశ్వత అసమర్థత విషయములో బకాయిల వసూలు:**

కార్డు మెంబర్ యొక్క మరణము/ శాశ్వత అసమర్థత జరిగిన మీదట, బకాయి ఉన్న మొత్తాన్ని వసూలు చేసుకోవడానికి బ్యాంకు ప్రయత్నిస్తుంది మరియు ఖాతాను కార్డ్ మెంబర్ యొక్క వారసుదారుతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటుంది.

**(v) కార్డుదారు కొరకు అందుబాటులో ఉండే బీమా వర్తింపు మరియు పాలసీ యాక్టివేషన్ యొక్క తేదీ:**

కార్డ్ మెంబర్ ఒప్పందం యొక్క షరతులు మరియు నిబంధనలలో కనబరచినట్లుగా కార్డ్ మెంబర్/ కస్టమరుకు అందుబాటులో ఉండే బీమా పాలసీని క్రెడిట్ కార్డు కలిగి ఉంటుంది. నష్టమును బ్యాంకుకు తెలియజేయడానికి 1 రోజు ముందు మరియు నష్టమును బ్యాంకుకు తెలియజేసిన అనంతరం 7 రోజులలోపున ఏవైనా నష్టాలను పాలసీ కవర్ చేస్తుంది. క్లెయిమును సాధ్యమైనంత త్వరగా బ్యాంకుకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

**(E) కార్డు సభ్యత్వము యొక్క రద్దు / పునరుద్ధరణను తిరిగి ఇవ్వడం**

**(i) కార్డ్ మెంబర్ చే కార్డు తిరిగి ఇవ్వబడటం కొరకు పద్ధతి**

(a) క్రెడిట్ కార్డు(లు) అన్నింటినీ ఐమూలగా మ్యాగ్నెటిక్ పట్టీ మీదుగా సగానికి కత్తిరించి, ఒక వ్రాతపూర్వక అభ్యర్థనతో గానీ బ్యాంకుకు తిరిగి అందజేస్తూ లేదా బ్యాంక్ యొక్క 24 గంటల కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్ కి కాల్ చేయడం ద్వారా గానీ క్రెడిట్ కార్డు(ల) తో అనుసంధానమై ఉన్న అన్ని సౌకర్యాలు మరియు ప్రయోజనాల రద్దును కోరుతూ కార్డ్ మెంబర్ ఏ సమయంలోనైనా ఈ కార్డు ఖాతాను రద్దు చేసుకోడానికి ఎంచుకోవచ్చు. ప్రాథమిక కార్డ్ మెంబర్ బ్యాంకుకు వ్రాతపూర్వకంగా తెలియజేయడం ద్వారా అదనపు కార్డు (ల) వాడకమును రద్దు చేసుకోవచ్చు, ఐతే అది ఎలా ఉన్నప్పటికిన్నీ, అదనపు క్రెడిట్ కార్డు(ల) వాడకముచే జరిగిన ఖర్చులు, ఛార్జీలకు ప్రాథమిక కార్డ్ మెంబర్ బాధ్యులుగానే నిలిచి ఉంటారు.

వార్షిక రుసుములు మరియు/లేదా ఇతర ఛార్జీలు ఏవీ ప్రో-రేటా ప్రాతిపదికన తిరిగి చెల్లించబడవు.

**(ii) ఆర్‌బిఎల్ బ్యాంక్ చే రద్దు / పునరుద్ధరణ**

a. బ్యాంకు తన స్వంత విచక్షణతో, ఏ సమయములోనైనా వెంటనే క్రెడిట్ కార్డ్ సౌకర్యమును రద్దు చేయవచ్చు లేదా ఎటువంటి కారణమును తెలియజేయకుండానే మరియు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే ఏ సమయములోనైనా దాని వాడకమును నిర్బంధించవచ్చు. క్రెడిట్ కార్డు సదుపాయమును బ్యాంకు రద్దు చేసిన చోట, కార్డు ఖాతా పైన బాకీ పడి ఉన్న మొత్తాలు అన్నీ (ఛార్జీలు లేదా ఇంకా డెబిట్ చేయబడని నగదు అడ్వాన్సులతో సహా) బకాయిలుగా మారతాయి మరియు వెంటనే చెల్లించదగినవిగా అవుతాయి. రద్దు చేయబడిన క్రెడిట్ కార్డుల గురించి బ్యాంకు అన్ని వ్యవస్థాపనలకూ (క్రెడిట్ కార్డు చెల్లుబాటు/ స్వీకారము అయ్యే చోట్ల) తెలియజేయవచ్చు. ఒకవేళ క్రెడిట్ కార్డ్ గనక రద్దు చేయబడితే, కార్డ్ మెంబర్ దానిని సగానికి ఐమూలగా కత్తిరించి ఆ రెండు సగాలనూ వెంటనే బ్యాంకుకు తిరిగి పంపించాలి. వార్షిక రుసుములు లేదా ఇతర ఛార్జీలు ఏవీ ప్రో-రేటా ప్రాతిపదికన తిరిగి చెల్లించబడవు.

b. కార్డ్ మెంబర్ అతని/ఆమె ఉద్యోగాన్ని, వృత్తిని లేదా చిరునామాను మార్చుకున్న ఉదంతములో, లేదా అతని/ఆమె యొక్క ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగ స్థానం నుండి బదిలీ అయిన పక్షములో, లేదా అతని/ఆమె జీతము ఖాతా/ప్రధాన బ్యాంక్ ఖాతా (ఆయా ఉదంతమును బట్టి) మార్చుకున్న పక్షములో, బ్యాంక్ తన సంపూర్ణ స్వంత విచక్షణ మేరకు క్రెడిట్ కార్డ్ సదుపాయమును నిలిపివేసే హక్కును కలిగి ఉంటుంది. ఒకసారి క్రెడిట్ కార్డు ఖాతా రద్దు అయిన/మూసివేయబడిన పక్షములో, క్రెడిట్ కార్డు యొక్క సదుపాయాలు (ప్రయోజనాలు, మరియు సేవలతో సహా) ఉపసంహరించబడినట్లు భావించబడుతుంది, మరియు అటువంటి సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడం అనేది తనంతట తానుగా జరగదు మరియు బ్యాంక్ యొక్క సంపూర్ణ స్వయం విచక్షణ ప్రకారమే జరుగుతుందని కార్డ్ మెంబర్ ప్రత్యేకించి తెలియజేస్తున్నారు. క్రెడిట్ కార్డు రద్దు చేయబడిన మీదట (ఏ కారణం కోసమైనా ఏది ఏమైనా), కార్డ్ మెంబర్:

• క్రెడిట్ కార్డును ఉపయోగించకూడదు, కార్డును ఐమూలగా సగానికి కత్తిరించాలి మరియు వాటిని బ్యాంకుకు తిరిగి ఇచ్చివేయడం అనేది కార్డు యొక్క ఏ వాడుక కొరకైనా బాధ్యత అయి ఉంటుంది
కార్డును ఐమూలగా సగానికి కత్తిరించి బ్యాంకుకు తిరిగి ఇచ్చే వరకు ఛార్జీల చెల్లింపుతో సహా
• క్రెడిట్ కార్డ్ వాడకపు నిబంధనలకు అనుగుణంగా బ్యాంకుకు విధిగా చెల్లింపులు చేయడం కొనసాగించాలి.

c. ఒకవేళ కార్డ్ మెంబర్ (ల) క్రెడిట్ కార్డు ఎప్పటికీ ఉపయోగించని పక్షములో, లేదా 90 రోజులకు మించి ఉపయోగించనట్లయితే, దాని ప్రయోజనాలను బ్యాంకు ఉపసంహరించుకోవచ్చు.

d. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారము దీర్ఘకాలం నిష్క్రియాత్మకం కారణంగా కార్డును ముగించివేయడం, 1 సంవత్సరం పాటు క్రెడిట్ కార్డులను ఉపయోగించకుంటే, అది శాశ్వతంగా క్రెడిట్ కార్డును మూసివేసేందుకు దారితీస్తుంది. 1 సంవత్సరానికి మించి నిష్క్రియాత్మకంగా ఉన్న పక్షములో, శాశ్వతంగా క్రెడిట్ కార్డును మూసివేయడానికి ముందు జవాబు/ సమాధానం ఇవ్వడానికి 30 రోజుల నోటీసు వ్యవధిని ఇస్తూ బ్యాంకు ఒక నోటీసును పంపిస్తుంది.

## (F) కార్డును పోగొట్టుకోవడం/ చోరీ/ దుర్వినియోగము

### (i) కార్డు పోగొట్టుకుపోవడం/చోరీ/ దుర్వినియోగము జరిగిన పక్షములో పాటించవలసిన పద్ధతి- కార్డును జారీ చేసినవారికి తెలియజేయు రూపము

కార్డును పోగొట్టుకున్నా, దొంగిలించబడినా, అందుకోకపోయినా, కార్డు ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా మరే ఇతర బ్యాంక్ యొక్క ఎటిఎం లోనికివెళ్ళి తిరిగి రాకపోయిన పక్షములో, లేదా అతని/ఆమె యొక్క సంబంధిత అనుమతి లేకుండా దుర్వినియోగం చేయబడినా 24 గంటల టోల్ ఫ్రీ నంబరుపై కస్టమర్ సర్వీసుకు కాల్ చేయడం ద్వారా కార్డ్ మెంబర్ వెంటనే బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది. దానికి అదనంగా, పోగొట్టుకున్న/ దొంగతనం/ దుర్వినియోగం జరిగిన పక్షములో, కార్డ్ మెంబర్ పోలీస్ ఫిర్యాదు/ ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) ను దాఖలు చేయాలి, దానియొక్క ఒక కాపీని బ్యాంకుకు పంపించాలి.

**(ii) పైన కనబరచిన విషయములో కార్డ్ మెంబర్ యొక్క బాధ్యత**

a. బ్యాంకుకు నోటీసు/కమ్యూనికేషన్ ఇవ్వడానికి ముందు క్రెడిట్ కార్డు యొక్క ఏదైనా అనధీకృత వాడకము నుండి ఉత్పన్నమయ్యే కార్డ్ మెంబర్ యొక్క నష్టబాధ్యత, బ్యాంకుకు నోటీసు/ కమ్యూనికేషన్ ఇచ్చేవరకూ జరిగిన అన్ని ఖర్చుల దిశగా ఉంటుంది మరియు బ్యాంకుచే నోటీసు అందుకోబడిన తర్వాత మాత్రమే శూన్యంగా ఉంటుంది.

b. ఏదేని వివాదం ఉన్న లావాదేవీకి సంబంధించి ఏదైనా దర్యాప్తు విషయములో కార్డ్ మెంబర్, బ్యాంకు, బ్యాంక్ యొక్క ప్రతినిధులు మరియు/లేదా చట్టబద్ధమైన అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తారు.

c. కార్డ్ మెంబర్ గనక క్రెడిట్ కార్డును తదనంతరం తిరిగి పొందిన సందర్భములో (చోరీని రిపోర్టు చేసిన తర్వాత),తిరిగి పొందిన క్రెడిట్ కార్డును ఉపయోగించకూడదు మరియు దానిని సగానికి కత్తిరించి వెంటనే బ్యాంక్ కు తిరిగి ఇవ్వాలి.

**(G) వెల్లడింపు**

ఆర్‌బిఎల్ బ్యాంక్, కార్డ్ మెంబర్ తిరిగిచెల్లింపు చరిత్ర మొదలగు అందుబాటులో ఉన్న సమాచారము అంతటి గురించి క్రెడిట్ సమాచార బ్యూరోలు లేదా చట్టముచే ఆమోదించబడిన అట్టి ఇతర ఏజెన్సీలతో భాగం పంచుకుంటుంది. ఇందుతో అందించబడిన ఫోటోగ్రాఫులతో సహా దరఖాస్తు ఫారములను తన వద్ద నిలిపి ఉంచుకోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది, మరియు వాటిని తిరిగి ఇవ్వదు.

a. క్రెడిట్ వెరిఫికేషన్ లేదా రెఫరెన్స్ పరిశీలనల ఆవశ్యకతలు లేదా ఈ ఒప్పందము మరియు/లేదా మరేవేని ఇతర ఒప్పందాలతో సహా కార్డ్ మెంబర్ కు సంబంధించిన అంతా/ఏదేని సమాచారము లేదా పత్రాలను వెల్లడి చేయుటకై తన ప్రయోజనాల పరిరక్షణ కొరకు లేదా కార్డ్ మెంబర్ పాల్పడిన వైఫల్యమును ఎప్పటికప్పుడు వర్తించబడే వెల్లడింపు నియమాలకు అనుగుణంగా భారతీయ రిజర్వు బ్యాంకు, ఆదాయపు పన్ను అధికారులు,

ట్రిబ్యునళ్ళు, కోర్టులు, న్యాయ సంస్థలు, ఇతర బ్యాంకులు, క్రెడిట్ బ్యూరో, ఆర్థిక సంస్థలు లేదా మరే ఇతర తృతీయ పక్షముతో వెల్లడించుటకు కార్డ్ మెంబర్ ఇందుమూలంగా స్పష్టంగా బ్యాంకుకు అధికారం ఇస్తున్నారు.

b. కార్డ్ మెంబర్ చే ఒక స్పష్టమైన సమ్మతి ఇవ్వబడిన పక్షములో మాత్రమే, క్రెడిట్ కార్డు దరఖాస్తు ఫారములో లేదా ఇతరత్రా కార్డ్ మెంబర్ చే పొందుపరచబడిన సమాచారమును తదుపరి బ్యాంకు ఎప్పటికప్పుడు నిల్వమొత్తం బదిలీ, ఇఎంఐ ఆఫర్లు, నగదు-సంబంధిత ఆఫర్లు మరియు బీమా ఉత్పత్తులతో సహా వాటికే పరిమితం కాకుండా కార్డు సంబంధిత ఆఫర్లను అమ్మడానికై మార్కెటింగ్ ఆవశ్యకతల కొరకు ఉపయోగించుకోవచ్చునని కార్డ్ మెంబర్ ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు. తదుపరిగా, వర్తించునట్లుగా వెల్లడింపు నియమాలకు అనుగుణంగా, బ్యాంక్ ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు బ్యాంక్ ఇతర ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి ఉపయోగించవచ్చు. కార్డ్ మెంబర్(లు) అసౌకర్యానికి గురి కాకుండునట్లుగా చూసుకోవడానికై, బ్యాంకు "డూ నాట్ కాల్" అనే ఒక రిజిస్టరును నిర్వహిస్తుంది మరియు ఒకవేళ కార్డ్ మెంబర్ (లు) కు గనక ఏవేని మార్కెటింగ్ ఆఫర్ల కొరకు కాల్ చేయకూడదని కోరుకుంటే, సదరు సంప్రదింపు నంబర్లను అట్టి రిజిస్టరులో జాబితా చేయుటకు గాను, వారు 24 గంటల బ్యాంక్ కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు లేదా cardservices@rblbank.com కు ఒక ఇమెయిల్ పంపించవచ్చు. తమకు సంబంధించిన సంప్రదింపు వివరాలను తీసివేయుటకు బ్యాంక్ వెబ్‌సైట్ పైన రిజిస్టర్ చేసుకోండి.

c. ఒకవేళ బ్యాంకు గనక ప్రతికూల రిపోర్టులను అందుకున్న పక్షములో (కార్డ్ మెంబర్(ల) యొక్క క్రెడిట్ యోగ్యత గురించి లేదా అట్టి ప్రభావం గురించి కొంత), బ్యాంకు క్రెడిట్ కార్డును రద్దు చేయవచ్చు, ఆ మీదట మొత్తం బకాయి మొత్తం అదే విధంగా క్రెడిట్ కార్డు యొక్క వాడకం ద్వారా కలిగే ఏవేని తదుపరి ఛార్జీలు/ రుసుములు, ఒక స్టేట్‌మెంట్ లో ఇంకా బిల్లు చేయబడనప్పటికీ, వెంటనే సదరు కార్డ్ మెంబర్(ల)చే బాకీ పడినవిగా మరియు చెల్లించదగినవిగా అవుతాయి.

d. కార్డ్ మెంబర్ నమోదు చేసుకోబడిన ప్రయోజనాలు లేదా కార్యక్రమాలను ఇవ్వడానికి, సేవ చేయుటకు మరియు నిర్వహించుటకు బ్యాంకుకు వీలు కలిగేలా కార్డ్ మెంబర్ కు సంబంధించిన సమాచారమును తృతీయ పక్షాలతో పంచుకోవడానికి కార్డ్ మెంబర్ బ్యాంకుకు అధికారం ఇస్తున్నారు.

e. దీనికి విరుద్ధంగా ఇందులో ఇక్కడ ఏదైనా ఉన్నప్పటికిన్నీ, కార్డ్ మెంబర్ ఈ ఒప్పందం మరియు/లేదా ఏదైనా ఇతర ఒప్పందం, కార్డ్ మెంబర్ మరియు బ్యాంక్ మధ్య ఏదైనా ప్రయోజనం కోసం లావాదేవీలు లేదా వ్యవహారాలతో సహ కార్డ్ మెంబర్ గురించిన ఏదైనా సమాచారం లేదా పత్రాలను వీరికి వెల్లడించడానికి కార్డ్ మెంబర్ బ్యాంకుకు అధికారం ఇస్తారు: a) దీని ప్రధాన కార్యాలయం లేదా బ్యాంక్ యొక్క ఏవైనా ఇతర శాఖలు, అనుబంధ సంస్థలు లేదా అనుబంధిత లేదా సహానుబంధ కంపెనీలు; b) బ్యాంకు యొక్క వృత్తిపరమైన సలహాదారులు; c) బ్యాంక్ లేదా దాని ఏవైనా వ్యాపార సంస్థలు, హక్కులు, ఆస్తులు లేదా బాధ్యతలలో ఎవరైనా సంభావ్య లేదా వాస్తవ కొనుగోలుదారు/ కేటాయింపుదారు; లేదా d) చట్టముచే ఆవశ్యకమైన విధంగా వెల్లడింపు చేయాల్సిన ఎవరైనా ఇతర వ్యక్తికి.

f. క్రెడిట్ సమాచార బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) అనేది భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క పనివిధానం మరియు స్థిరత్వమును మెరుగుపరచడానికి గాను భారత ప్రభుత్వము మరియు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బిఐ) యొక్క ఒక చొరవ. ఇది, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల మధ్య సమాచారమార్పిడి చేసుకోవడానికి, తద్వారా కస్టమర్లు తమకు తాముగా వివిధ సంస్థల నుండి మెరుగైన క్రెడిట్ షరతులను పొందడానికి వీలు కలిగేలా ఒక సమర్థవంతమైన పద్ధతిని అందించుటకై భారతీయ రిజర్వు బ్యాంక్ యొక్క ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది.

g. ఈ చొరవలో పాల్గొంటున్న బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలన్నీ కస్టమర్ డేటాను సిబిల్ మరియు ఇతర క్రెడిట్ సమాచార బ్యూరోలతో పంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. పై విషయాలను దృష్టిలో ఉంచుకొని, బ్యాంకు, కార్డ్ మెంబర్(లు) /యాడ్-ఆన్ కార్డ్ మెంబర్(ల) ఖాతాకు సంబంధించిన డేటాను సిబి మరియు ఇతర క్రెడిట్ సమాచార బ్యూరోలకు రిపోర్టు చేస్తుంది.

h. వ్యాపార ఆచరణలు మరియు వర్తించు నిబంధనల ప్రకారము, ఎప్పటికప్పుడు బ్యాంకుచే నిర్ణయించబడినట్లుగా కార్డ్ మెంబర్(ల) సమాచారమును ఏదేని ప్రస్తుతమున్న లేదా భవిష్యత్ క్రెడిట్ బ్యూరోలతో పంచుకోవడానికి బ్యాంక్ కు అధికారం ఇవ్వబడి ఉందని కార్డ్ మెంబర్(లు) అంగీకారం తెలియజేస్తున్నారు. భారతీయ ఆర్థిక వ్యవస్థ, మరియు అట్టి ఇతర ప్రతిపత్తి సంస్థల పనివిధానం మరియు స్థిరత్వమును మెరుగుపరచడానికి గాను, సదరు సమాచారము సిబిల్ లేదా సమర్థ ప్రాధికార సంస్థలచే ఆమోదించబడిన/ నోటిఫై చేయబడిన ఏదేని ఇతర క్రెడిట్ సమాచార బ్యూరోకు పంపించబడవచ్చు.

i. రిపోర్టు చేయబడిన కార్డ్ మెంబర్ తన అన్ని బకాయిలనూ తదనంతరం బ్యాంకుకు చెల్లించి లేదా బ్యాంక్ యొక్క సంతృప్తి మేరకు పూర్తిగా పరిష్కరించిన పక్షములో, ఆ మార్పు ప్రతిఫలించుటకై సదరు కార్డ్ మెంబర్ యొక్క తాజా వివరాలు సిబిల్ లేదా అట్టి ఇతర సమాచార బ్యూరోకు అందించేలా చూసుకోవడంలో బ్యాంకు తన వంతుగా సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది.

j. యుఐడిఎఐ నుండి కేవైసీ అందుకోబడిన విధంగా/ బిఎఫ్ఎల్ / క్రెడిట్ బ్యూరోలు/ చట్టబద్ధ సంస్థలు /అనుబంధ సంస్థలు/ సహచర సంస్థలు/క్రెడిట్ బ్యూరోలు/ మూల్యాంకన సంస్థలు, సేవా ప్రదాతలు, బ్యాంకులు/ఆర్థిక సంస్థ, ప్రభుత్వ/ నియంత్రణ అధికారులతో దరఖాస్తు ఫారములలో నాచే పొందుపరచబడిన సమాచారము లేదా కేవైసీ సమాచారము, క్రెడిట్ రిస్క్ విశ్లేషణను సరిచూసుకోవడానికి తృతీయ పక్షాలకు, లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ తగినదిగా భావించిన ఇతర ఆవశ్యకతల కొరకు ఏదైనా/అంతా సమాచారమును తెలియజేసి మరియు వెల్లడి చేయడానికి నేను ఆర్‌బిఎల్ బ్యాంక్ కు అధికారము మరియు సమ్మతిని ఇస్తున్నాను. కార్డ్ మెంబర్ గనక ఏదేని ఆర్థిక సహాయం/ సౌకర్యాలు/ ఆర్థిక/ క్రెడిట్ సౌకర్యము యొక్క అసలు మొత్తము లేదా దానిపై బాకీ ఉన్న వడ్డీ/ఛార్జీల చెల్లింపు లేదా వాపసు చెల్లింపులో వైఫల్యానికి పాల్పడిన పక్షములో,

ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు/ లేదా భారతీయ రిజర్వు బ్యాంకు వైఫల్యం యొక్క వివరాలను మరియు కార్డ్ మెంబర్ / లేదా వారి డైరెక్టర్లు/ భాగస్థులు/ యాడ్-ఆన్ కార్డుదారుల పేర్లను వర్తింపును బట్టి, వైఫల్యదారులుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా భారతీయ రిజర్వు బ్యాంకు తమ సంపూర్ణ విచక్షణపై తగినదిగా భావించిన తీరులో మరియు అట్టి మాధ్యమం ద్వారా వెల్లడి చేయడానికి లేదా ప్రచురించడానికి నిర్హేతుకమైన హక్కును కలిగి ఉంటాయి. క్రెడిట్ సమాచార కంపెనీల (నియంత్రణ) చట్టము, 2005 ప్రకారం కార్డ్ మెంబర్ యొక్క గడచిన రోజుల క్రెడిట్ చరిత్ర/తిరిగి చెల్లింపు రికార్డు మరియు/లేదా గడువు తీరిన రోజుల స్థితికి సంబంధించిన సమాచారమును ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్ సమాచార బ్యూరోకు వెల్లడి చేస్తుంది. క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు యొక్క స్వీకారం అనేది కార్డ్ మెంబర్ క్రెడిట్ యోగ్యత యొక్క ప్రతికూల నివేదికలు లేకపోవడంపై ఆధారపడి ఉంటుంది. కార్డ్ ఖాతాలో జరిగిన ఏవైనా అపరాధాలను, కార్డు ద్వారా లేదా ఇతరత్రా కార్డ్ మెంబర్ యొక్క క్రెడిట్ సదుపాయం యొక్క ఉపసంహరణను ఆర్‌బిఎల్ బ్యాంక్ ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు తెలియజేయవచ్చు. అందుకోబడిన ప్రతికూల రిపోర్టుల ఆధారంగా (కార్డ్ మెంబర్ లేదా అతని/ఆమె యొక్క కుటుంబ సభ్యుల క్రెడిట్ యోగ్యతకు సంబంధించి), ఆర్‌బిఎల్ బ్యాంక్, వ్రాతపూర్వకంగా 15 రోజుల ముందస్తు నోటీసు ఇచ్చిన తర్వాత, క్రెడిట్ కార్డును రద్దు చేయవచ్చు, ఆ మీదట కార్డు ఖాతాలోని మొత్తం నిల్వ సొమ్ము అదే విధంగా కార్డు యొక్క వాడకం ద్వారా కలిగే ఏవేని తదుపరి ఛార్జీలు, కార్డు ఖాతాకు ఇంకా బిల్లు చేయబడనప్పటికీ, వెంటనే కార్డ్ మెంబర్ చే చెల్లించదగినవిగా అవుతాయి. ఆర్థిక సహాయం ఎక్కడి నుండి అందుకోబడింది లేదా సమాచారం వెల్లడించబడిన బ్యాంకు ఏది లేదా ఆర్థిక ప్రతిపత్తి యొక్క పేరును కార్డ్ మెంబర్ కు వెల్లడి చేసే కర్తవ్యబాధ్యత ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఉండదు.

k. ఒక క్రెడిట్ కార్డు ఖాతా మూడు రోజులకు మించి 'గత బకాయీ' గా నిలిచి ఉంటే మాత్రమే బ్యాంకు ఒక క్రెడిట్ కార్డు ఖాతాను 'గత బకాయీ' గా క్రెడిట్ సమాచార కంపెనీల (సిఐసి లు)కు రిపోర్టు చేస్తుంది. 'గత బకాయీ రోజుల' సంఖ్య, క్రెడిట్ కార్డు స్టేట్‌మెంటులో కనబరచియున్న చెల్లింపు గడువు తేదీ నుండి లెక్కించబడుతుంది.

ఒక క్రెడిట్ కార్డుదారును ఆర్థిక అపరాధిగా క్రెడిట్ సమాచార కంపెనీ (సిఐసి)కి రిపోర్టు చేసే ముందుగా, అతనిని/ఆమెను వైఫల్యదారుగా సిఐసి కి రిపోర్టు చేస్తున్న విషయం గురించి బ్యాంకు అట్టి కార్డుదారుకు ఏడు-రోజుల నోటీసు వ్యవధిని జారీ చేస్తుంది. వైఫల్యదారుగా రిపోర్టు చేసిన తర్వాత కస్టమరు గనక అతని/ఆమె బకాయీలను చెల్లించి పరిష్కరించుకున్న పక్షములో, బ్యాంకు ఆ స్థితిని, బకాయీలను చెల్లించి పరిష్కరించుకున్న తేదీ నుండి ఒక నెల లోపున అప్‌డేట్ చేస్తుంది.

## (H) కార్డు భద్రత

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వారి తప్పనిసరి నిబంధనల ప్రకారము, కొత్తగా జారీ చేయబడిన, తిరిగి-జారీ చేయబడిన మరియు నవీకరించబడిన క్రెడిట్ కార్డులు అన్నీ, భద్రతా చర్యగా డొమెస్టిక్ పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) మరియు ఎటిఎం లావాదేవీలకు తప్ప, అన్ని లావాదేవీలకూ యాక్టివేట్ స్థితిలో పంపిణీ చేయబడతాయి. ఒకవేళ కార్డ్ మెంబర్ గనక డొమెస్టిక్, అంతర్జాతీయ, ఆన్‌లైన్, పిఓఎస్, కాంటాక్ట్‌లెస్, మరియు నగదు విత్‌డ్రాయల్స్ వంటి ఏదేని కేటగరీలో వాడకము కొరకు అతని/ఆమె యొక్క క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవాలనుకుంటే, అవసరమైన మార్పులు చేయడానికి గాను కార్డ్ మెంబర్ www.rblbank.com ను సందర్శించాల్సిందిగా సలహా ఇవ్వడమైనది.

18 నెలల పాటు లేదా అంతకంటే ఎక్కువ కాలము ఆన్ లైన్/అంతర్జాతీయ/ కాంటాక్ట్‌లెస్ లావాదేవీల కొరకు ఉపయోగించని కార్డులు ఆ నిర్దిష్ట కేటగరీ కొరకు వాటంతట అవే నిష్క్రియం చేయబడతాయని కార్డ్ మెంబర్ గమనించాలి. ఒకవేళ కార్డ్ మెంబర్ గనక ఈ నిష్క్రియ చర్య కారణంగా స్విచ్ ఆఫ్ అయిన ఏదేని కేటగరీలో వాడకము కొరకు అతని/ఆమె యొక్క క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేసుకోవాలనుకుంటే, అవసరమైన మార్పులు చేయడానికి గాను కార్డ్ మెంబర్ www.rblbank.com ను సందర్శించాల్సిందిగా సలహా ఇవ్వడమైనది.

## (I) స్పెషల్ మెన్షన్ గా వర్గీకరణ

**అకౌంట్ (ప్రత్యేకంగా కనబరచిన ఖాతా) (SMA) మరియు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్ (నిరర్థక ఆస్తి) (NPA) గా ఉన్నతీకరణ**

ఒకవేళ ఒక లోన్/క్రెడిట్ కార్డు ఖాతా యొక్క గడువు తేదీ గనక 2019, జనవరి 22 వ తేదీ అయి ఉండి, మరియు పూర్తి బకాయిలు గనక అంతకు ముందే అందకపోతే, ఋణమిచ్చిన సంస్థ ఈ తేదీ కొరకు రోజు-ముగింపు ప్రక్రియను నడుపుతుంది, బకాయి గడువు తేదీ 2019, జనవరి 22 వ తేదీ అయి ఉంటుంది మరియు ఆ ఖాతా SMA-0 గా వర్గీకరించబడుతుంది

ఒకవేళ పూర్తి బకాయి మొత్తము (ఏవైనా ఉంటే, ఛార్జీలతో సహా) తదుపరి రోజున (23, జనవరి 2019) లేదా ఏదైనా భవిష్యత్తు తేదీన తీర్చివేసినట్లయితే, అప్పుడు ఖాతాలోని DPD రోజు ఆఖరుకు జీరో అవుతుంది, అప్పుడు ఖాతా క్రమబద్ధీకరించబడినదిగా వర్గీకరించబడుతుంది.

ఒకవేళ ఖాతా బకాయి పడి ఉన్నట్లుగానే కొనసాగితే, అప్పుడు నిరంతరంగా 60 రోజుల పాటు బకాయి పడిన ఖాతాగా కొనసాగిన మీదట 2019, మార్చి 23 వ తేదీన రోజు-ముగింపు ప్రక్రియను నడిపిన తర్వాత ఈ ఖాతా SMA-1 గా ట్యాగ్ చేయబడుతుంది.

ఒకవేళ ఆ ఖాతా గనక ఇంకనూ తదుపరి బకాయి పడి ఉన్నట్లుగానే నిలిచిపోయి కొనసాగితే, 2019, ఏప్రిల్ 22 వ తేదీన రోజుముగింపు ప్రక్రియను నడిపిన తర్వాత అది NPA గా వర్గీకరణ పొందుతుంది.

ఆస్తి వర్గీకరణ (అనగా, NPA కేటగరీ) అనేది ఋణగ్రహీత స్థాయిలో (అనగా బ్యాంకుతో అన్ని సంబంధ బాంధవ్యాలు) వర్గీకరించబడుతుంది.

NPA ల విషయములో, బ్యాంకుతో గల సంబంధబాంధవ్యాలు అన్నింటి లోనూ మొత్తంగా ఉన్న బకాయిలు అన్నింటినీ పూర్తిగా చెల్లించవలసి ఉంటుంది మరియు ఋణగ్రహీత స్థాయిలో ఏదైనా ఇవ్వబడిన తేదీన బకాయి మొత్తము గనక జీరో ఉంటే, అప్పుడు మొత్తం సంబంధబాంధవ్యాలన్నీ ఉన్నతీకరణ కొరకు పరిగణించబడతాయి.

## అస్వీకార ప్రకటన

*ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, బాహ్య సేవా ప్రదాత/ల లేదా ఏజెంట్/ల యొక్క సేవలను మరియు తన ఉత్పత్తులకు సంబంధించి కావలసిన లేదా అవసరమైన షరతులపై వినియోగించుకోవచ్చు.

RBL_CC/MITC/28/02/2024

www.rblbank.com

ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్
కార్డ్ ఆపరేటింగ్ కేంద్రము: యూనిట్ నం 306-11, 3 వ ఫ్లోర్, JMD మెగాపోలిస్, సోహ్నా రోడ్, సెక్టార్ 48, గుర్‌గాంవ్, హర్యానా.
సిఐఎన్: L65191PN1943PLC007308